నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | నవంబర్ 03, 2024 | www.navatelangana.com

నేడు బీసీ గర్జనను విజయవంతం చేయాలి :బీసీ జేఏసీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలో ఈ నెల 3న జరిగే బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ తమ్మడ బోయిన అర్జున్, కోల సైదులు ముదిరాజ్, దాసరాజు జయరాజు, తిరుమలగిరి అశోక్, మారం శ్రీనివాస్, బంటు సైదులు కోరారు. శనివారం పట్టణకేంద్రంలో బీసీ గర్జన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా అయితే సకలజనులు పోరాటం చేశారో అదేవిధంగా బీసీలందరూ పోరాడి రాజకీయ పదవులు సాధించుకోవాలన్నారు. బీసీ గర్జనకు బీసీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పుప్పాల సత్యం, సత్యనారాయణ, కస్తూరి ప్రభాకర్, నల్లగంతుల నాగభూషణం, గంగపుత్ర సైదులు, గాదుగోని మహేష్ గౌడ్, చేగొండి మురళి యాదవ్, ఈశ్వరచారి, ఆధారపు మురళి, కందరబోయిన వీర్రాజు, వెంకటేశ్వర్లు, ఉన్న రాములు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-త్రిపురారం

మండల పరిధిలోని గ్రామాల్లో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాలకు నూతన డీలర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ ప్రమీల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సత్యనారాయణ పురం- బీసీ, గంటా రావు క్యాంప-ఓసీ, బడాయి గడ్డ-ఎస్టీ , వస్రం తండా-ఎస్టీ , త్రిపురారంబి2-బీసీ , కంపాసాగం- ఓసీ రిజర్వేషన్ల ప్రకారం దరఖాస్తులను ఈ నెల 4 తేదీ నుండి 18 వ తేదీ వరకు తహసీల్దార్ కార్యాలయంలో అందజేయవచ్చునని తెలిపారు.పదవ తరగతి పూర్తి చేసిన వారు అర్హులు. దరఖాస్తుదారులు అకౌంట్ నెంబర్.52122622519 ఎస్ బీ ఐ రాజీవ్ చౌక్ మిర్యాలగూడ బ్రాంచ్ లో ఆర్ డీఓ మిర్యాలగూడ పేరు మీద రూ. 250 రేమిట్‌ను దరఖాస్తుతో పాటు జత చేయాలని తెలిపారు. ఏ గ్రామపంచాయతీకి చెందినవారు ఆ గ్రామ పంచాయతీకి దరఖాస్తు చేసుకోవాలి కోరారు.

ప్రపంచం చూపు ఎర్రజెండా వైపు




- బీజేపీ పాలనలో ప్రజలను పీక్కుతింటున్న అఘోరాలు, కార్పొరేట్ శక్తులు
- 8వ మండల మహాసభలో జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ- వేములపల్లి

కమ్యూనిస్టు అనుసరిస్తున్న సిద్ధాంతాలతో, విధానాలతో ప్రపంచం మొత్తం ఎర్రజెండా వైపే చూస్తుందని, బీజేపీ పాలనలో అఘోరాలు శవాలను పీక్కుతింటుంటే, కార్పొరేట్ శక్తులు ప్రజల రక్తాన్ని తాగుతున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో 8వ మండల మహాసభ నిర్వహించారు. సభ ప్రారంభంలో అమరులైన కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులకు సంతాపం తెలియజేస్తూ జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కమ్యూనిస్టులను కొంతమంది చులకన చేస్తున్నారని భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎర్రజెండాతోనే తిరుగుబాటు జరిగిందని గుర్తుంచుకోవాలన్నారు. ప్రపంచం ఎర్రజెండా విధానాలను అనుసరించడానికి సుముఖంగా ఉందన్నారు. శ్రీలంకలో కమ్యూనిస్టు రాజ్యం రావడానికి ఇదే నిదర్శనం అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం10 సంవత్సరాల ఆరు నెలల కావస్తున్న దేశ అభివృద్ధి జరగలేదన్నారు. ప్రాంతీయ పార్టీల సహకారంతో అధికారంలోకి వచ్చింది కానీ నైతికంగా ఓడిందన్నారు. ప్రజా సంక్షేమం మరిచి ఒకే పాలన, ఒకే భాష ఒకే పన్ను అంటూ అవసరం లేని విషయాలపై దృష్టి సారిస్తున్నారన్నారు. విజ్ఞానం పెరుగుతున్న సమయంలో మూఢ విశ్వాసాలపై ప్రజల దృష్టిని మరల్చే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల మధ్య అసమానతలు సృష్టిస్తూ ప్రాంతీయ, మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. రాబోయే కాలంలో ఇలాంటి శక్తులను ఎదురుకోవడం కోసం సమరశీల పోరాటాలు సాగించాలని, అది కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందన్నారు. అందరికీ విద్య, వైద్యం, కూడు, గూడు, గుడ్డ కావాలని కోరుకునేది సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. దేశం, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయేలా పాలన సాగుతుందని, ఒక కోటి 85 లక్షల కోట్లు దేశం అప్పు చేయగా ఎనిమిది లక్షల కోట్లు రాష్ట్రం అప్పు చేసిందన్నారు. దీంతో దేశంలో ప్రతి ఒక్కరిపై మూడున్నర లక్షల అప్పు పడనుందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది మాసాలవుతున్న సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. పాలన మీద మంత్రులకు పట్టులేదని ప్రజల్లో అసంతృప్తి పెరిగిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తే గత పాలకులకు పట్టిన గతే పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పద్ధతి మార్చుకోకపోతే ప్రశ్నిస్తామని ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలోని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రయోజనం మరచి రాజకీయ ప్రయోజనం కోసం వెంపర్లాడుతున్నారన్నారు. సీపీఐ(ఎం) పేదవాళ్ల అసంఘటితకార్మికుల రైతుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సీట్లు, ఓట్లు ముఖ్యం కాదని ప్రజా సంక్షేమ ముఖ్యమన్నారు. అసమానతలు లేకుండా ఐక్యంగా పోరాటం సాగించాలన్నారు. సీతారాం ఏచూరి దేశంలోనే గొప్ప మేధావి అని అతని మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. వేములపల్లి మండలంలో తోపు చర్ల పిర్కా కమ్యూనిస్టులకు కంచుకోట అన్నారు. స్వార్ధ ప్రయోజనాలు స్వార్ధ రాజకీయాల వల్ల కొంత బలహీన పడిందని దీనికి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రతి శాఖ పనితీరును సమీక్షించుకొని బలోపేతం చేయాలన్నారు. రాబోయే కాలం కమ్యూనిస్టుల దేనన్నారు. అనంతరం మండల కార్యదర్శి పాదూ రి శశిధర్ రెడ్డి మండల నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గౌతమ్ రెడ్డి, పాదూరి గోవర్ధన, చిన్న సైదులు, మంగారెడ్డి, ఎస్‌కే. ఆయుబ్, పరశురాములు ,సీతారాములు ,చైతన్య, సత్తిరెడ్డి ,ప్రణీత్ రెడ్డి, ధర్మయ్య, సంపత్ ,సైదులు, భిక్షం, ఇందిరమ్మ, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి సమగ్ర కుటుంబ సర్వే..

- ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సర్వే ఎన్యుమరేటర్లుగా
- ఒంటి పూట బడి... మరో పూట సర్వే
- 4న ఉపాధ్యాయులకు శిక్షణ



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఈ నెల 6 నుండి సామాజిక ,ఆర్థిక, విద్య, రాజకీయ , కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు సిద్ధంగా ఉండాలని శనివారం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు అందాయి. రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విషయమై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .

ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సర్వే ఎన్యుమరేటర్లుగా

సామాజిక ,ఆర్థిక, విద్య, రాజకీయ , కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సర్వే ఎన్యుమరేటర్లుగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

ఒంటి పూట బడి... మరో పూట సర్వే

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉదయం పాఠశాల హాజరై విద్యార్థులకు బోధించడంతోపాటు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం సమయంలో ప్రాథమిక పాఠశాలకు సెలవు ఇయ్యాల్సి ఉంటుంది.. పాఠశాలలకు మధ్యాహ్న సమయంలో సమగ్ర కుటుంబ సర్వే విధుల్ని నిర్వహించనున్నారు.

4న ఉపాధ్యాయులకు శిక్షణ

. గత నెల 28న ఉపాధ్యాయులను మినహాయించి. అంగన్వాడీలతో ఇతర శాఖల అధికారులతో సర్వే చేసేందుకు శిక్షణ ఇచ్చారు. ఇప్పటికే శిక్షణ పొందిన వారిని తప్పిస్తూ తిరిగిప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ నిర్వహించనున్నారు. ఎస్‌జీటీ టీచర్లు, సరిపోని పక్షంలో ఇదివరకు గుర్తించిన ఎన్యుమరేటర్లలో ప్రతిభ కలిగిన వారిని సర్వేకు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖలలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్లు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, సీఆర్పీలు, తదితరులు అందరిని ఎన్యుమరేటర్లుగా తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్యుమరేటర్లకు ఇచ్చేందుకు తిరిగి గుర్తింపు కార్డులను తయారు చేయాలని, స్టిక్కర్లు అన్నిటిని మరోసారి ముద్రించి సిద్ధం చేసుకోవాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌జీటీ టీచర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించనున్న దృష్ట్యా వారికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.



డిసెంబర్ 2న మిర్యాలగూడలో సీపీఐ(ఎం) బహిరంగ సభ

నవతెలంగాణ-చండూరు

డిసెంబర్ 2,3,4, తేదీల్లో మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) బహిరంగసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో బహిరంగ సభ కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామల చేసే శ్రీశైలం సొరంగం మార్గం, గండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడం వల్లపనులు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక ,వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దీవాల తీయించాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అంబానీ ఆదోని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుందని విమర్శించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, డిండి డీపీఆర్ ను ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, చండూరు మండల కార్యదర్శి జరీపోతుల ధనంజయ, మోగదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, దుబ్బాక సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

జాప్యం చేయకుండా ట్యాబ్ ఎంట్రీ చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జాప్యం చేయకుండా ట్యాబ్ ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అంతాయ గూడెం వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో రైతులు, కేంద్రం నిర్వాహకులు, కూలీలు, హమాలీలతో ఆమె ధాన్యం సేకరణకు సంబంధించిన ముఖాముఖీ మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు నాగయ్యతో మాట్లాడుతూ ఎన్ని రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకువచ్చారని ?అడగగా, వారం రోజుల క్రితం ధాన్యం తేవడం జరిగిందని ,తేమ ఎక్కువగా ఉన్నందున ఇక్కడే ఆరబెట్టుకుంటున్నట్లు రైతు జవాబు ఇవ్వగా, తిరిగి వర్షం వచ్చే అవకాశం ఉన్నందున వెంటనే ధాన్యం కొనుగోలు చేసి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ఎంత మంది హమాలీలు ఉన్నారని? అడగగా, కాంట్రాక్టర్ మాట్లాడుతూ 45 మంది ఉన్నారని తెలిపారు .అనంతరం కలెక్టర్ అంతాయ గూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతమంది రైతులు ధాన్యం తీసుకువచ్చారని ప్రశ్నించగా? 60 మంది రైతులు వచ్చారని, 30 కాంట ఏర్పాటు చేయడం జరిగిందని, రోజు ఒక లారీ లోడుకు సంబంధించిన దాన్యం కేంద్రానికి వస్తున్నదని, ఇప్పటివరకు 500 ట్రక్ షీట్లు పంపించడం జరిగిందని తెలిపారు. అయితే వాటికి సంబంధించి ఇంకా ట్యాబ్ ఎంట్రీ చేయకపోవడంపై ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం రెండు రోజుల్లోనే డబ్బులు జమ చేస్తున్నదని, అందువల్ల ఆలస్యం చేయకుండా ట్రక్ షీట్లు వాపస్ తెప్పించుకొని ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు వేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ కొనుగోలు కేంద్రం ద్వారా కొన్న ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం చెత్త,చెదారం,మట్టి పెల్లలు లేకుండా శుభ్రంగా మిల్లులకు పంపించాలని చెప్పారు.కూలీలతో ఆమె మాట్లాడుతూ ఎక్కడినుండి వచ్చారని? అడగగా బీహార్ నుండి వచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రజలు పూర్తిగా ధాన్యం భోజనం పైన ఆధారపడి ఉంటారని, అందువల్ల ఎలాంటి తాలు, మట్టి పెల్లలు తేమ వంటివి లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేసి పంపించాలని ఆమె కూలీలకు సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ , తహసిల్దార్ ,కేంద్రం నిర్వాహకులు, ఉన్నారు.

ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్ల వేస్తున్న.. డీఈఓను డిస్మిస్ చేయాలి



- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లు వేస్తున్న డీఈఓను వెంటనే డిస్మిస్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనట్టుగా నల్లగొండ విద్యాశాఖలో ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపించారు. గతంలో జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు అవసరం ఉన్న చోట నుంచి తీసి విద్యార్థులు లేని దగ్గర, వారి వ్యక్తిగత అవసరాలు దృష్ట్యా ఉపాధ్యాయులు ఎక్కువ ఉన్న పాఠశాలల్లోకి ఉపాధ్యాయులను అక్రమంగా డిప్యూటేషన్ వేశారని ఆరోపించారు . రాజకీయ నాయకుల్లో ఒత్తిళ్ల ముసుగులో జిల్లా డీఈఓ ఆఫీస్ కేంద్రంగా ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయన్నారు. వెంటనే జిల్లా మంత్రి, కలెక్టర్ స్పందించి విద్యాశాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అక్రమ డిప్యూటేషన్ల పై సమీక్షించి తగు చర్యలు తీసుకొని తక్షణమే డీఈఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, స్వామి, కళ్యాణ్, వెంకటేష్, కిరణ్, న్యూమాన్, ప్రసన్న, కవిత, కావ్య ,నవదీప్, సాయి, జెలేందర్, మున్నా, జోసెఫ్, వంశీ, సిరివెన్నెల చరణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

నవతెలంగాణ -మునుగోడు



ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంల ఉపయోగపడుతున్నాదని డీసీసీబీచైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన మట్టిపల్లి లలిత కు 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కావడంతో ఎమ్మెల్యే ప్రత్యేక కామ్ కార్యాలయంలో బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆపద్బాంధవుడుగా ఆదుకునే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ నుండి పేద ప్రజలకు అందే ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్దిదారులకు అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి , కుంభం యాదగిరి రెడ్డి, బొందు రవి, ఇరుగుదిండ్ల బిక్షం , రావుల గోపాల్, అబ్బురగొని యాదయ్య , చీకూరు యాదగిరి, మట్టిపల్లి శంకర్ ,వరికుప్పల వెంకన్న , తీగల స్వామి తదితరులు ఉన్నారు.

కెనరా బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంక్ శాఖను శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు రీజనల్ మేనేజర్ శాంతికుమార్ మాట్లాడుతూ కెనరా బ్యాంకు 1906లో స్థాపించబడి ప్రస్తుతం 9658 శాఖలతో రూ.23 లక్షల 50 వేల కోట్ల వ్యాపారంతో దేశంలో 4వ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పరంగా 369 శాఖలతో రూ. లక్ష 7 వేల కోట్ల వ్యాపారంతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. నకిరేకల్ లో ఏర్పాటు చేసిన బ్యాంకు శాఖలో పొదుపు ఖాతాలు, రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్ తదితర సేవలను వినియోగించుకొని బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ పార్థ భట్టాచార్య, అధికారులు భూక్య నాగేశ్వరరావు, అవినాష్ కుమార్, విక్రమ్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు సాగర్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్



అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండవ సంవత్సరం విద్యార్థి అనుమోలు నిశాల్ ఎంపికైనట్లుగా ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని నర్మదాపురంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో బ్యాడ్మింటన్ అండర్ 17 విభాగంలో నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి అనుమోలు నిషాల్ తెలంగాణ రాష్ట్రం తరపున క్రీడా పోటీలలో పాల్గొన్నట్లుగా తెలిపారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహక నగదు

నవతెలంగాణ-నకిరేకల్



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహక నగదును అందజేస్తున్నట్లు నకిరేకల్, శాలిగౌరారం మండల విద్యాధికారులు ఎం. నాగయ్య, సైదులు పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నకిరేకల్, శాలిగౌరారం మండలాలలోని ఏడు ఉన్నత పాఠశాలలకు చెందిన 9,10 తరగతులు చదువుతున్న మెరిట్ విద్యార్థులకు ఒకొక్క పాఠశాల నుండి పదిమంది చొప్పున 70 మంది విద్యార్థులను ఎంపిక చేసి రూ. 70 వేలు ప్రోత్సహక నగదును అందజేశారు. ఈ ప్రాంత వాస్తవ్యుడు రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కే రాములు, స్కూల్ అసిస్టెంట్ వీరస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

రుణమాఫీపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

- కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది
- బీసీ కులగణన, సమగ్ర కుటుంబ సర్వేలో పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలి : కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

రైతు రుణమాఫీపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని దేవరకొండ శాసనసభ్యుడు బాలు నాయక్ అన్నారు.శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయ సమీపంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగింది. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఆలస్యమైన రైతులకు రుణమాఫీ పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే 531 గ్రామాలకు మంచినీరు అందించిందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై బిజెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి పిచ్చి పట్టినట్టుగా మాట్లాడుతున్నాడని విమర్శించారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసిన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండటం ఖాయమన్నారు.

డీసీసీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశంలో అందరికీ సమన్యాయం జరగాలని రాహుల్ గాంధీ కుల గణన జరగాలని నిర్ణయం తీసుకున్నాడని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. బీసీ కులగణ, సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ కుటుంబ సర్వే జరుగుతున్న సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్నో అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపిందని ఆరోపించారు. సమగ్ర కుటుంబ సర్వేతో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్ గా నిలవబోతుందని పేర్కొన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యుడు భత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీసీ కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా మన తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచి గా మారబోతుందన్నారు. ఈ సర్వే ద్వారా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన బడుగు బలహీన వర్గాల వారికి తగిన న్యాయం జరుగుతుందని అన్నారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ అరాచక పాలనను పాతి పెట్టాలన్నారు . కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వేలో మనమంతా భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ బొల్ల వెంకట్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య, సిరాజ్ ఖాన్, మహబూబ్ అలీ, హరీఫ్, ఇంతియాజ్ హుస్సేన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, కత్తుల కోటి,పలువురు మున్సిపల్ చైర్మెన్లు, మార్కెట్ కమిటీ చైర్మెన్లు, మండల కాంగ్రెస్ పార్టీ, బ్లాక్ కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ -వేములపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు. శనివారం మండలంలోని కామేపల్లిగూడెంలో గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో సుమారు 30 వేల కుటుంబాలకు పైగా గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నా రు. వృత్తి పోరాటంలో గీత కార్మికులు ప్రమాదాల బారిన పడుతున్నారని వారికి కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్లులను అందజేయాలన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో చెట్లు నరికి వేస్తున్నారని దీంతో ఉపాధి కోల్పోతున్నారన్నారు. బెల్టు షాపులను నియంత్రించాలని రుణాలు అందించి ఆర్థిక సాయం చేయాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారికి పది లక్షలు, అంగవైకల్యం కలిగిన వారికి లక్ష రూపాయలు వెంటనే అందచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, సైదులు, సత్తయ్య, అంజయ్య, వీరయ్య, పాపయ్య, రవి, వెంకన్న, సైదులు, పెద్ద నరసయ్య, సుధాకర్, బిక్కయ్య, ముత్యాలు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

వెంకన్న మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు



నవతెలంగాణ-అర్వపల్లి

ఆకారపు వెంకన్న మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు అన్నారు. మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకారపు వెంకన్న శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం వెంకన్న మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అని రెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపాక సత్యం,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శీగ నసిర్ గౌడ్ నర్సింగ కృష్ణమూర్తి, ఎల్లంల కొమురెల్లి మామిడి సత్యనారాయణ, జేరిపోతుల సోమయ్య, కుంభం మధు, కుంభం వెంకటేశ్వర్లు, బింగి కృష్ణమూర్తి మేకల సత్యనారాయణ దాసరి రవీందర్ నర్సింగ లింగయ్య, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



నవతెలంగాణ-కోదాడరూరల్

ఆగి ఉన్న లారీని తప్పించబోయి బ్రిక్స్ కంపెనీలో ఉన్న ట్రాక్టర్ డికొని యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్‌లో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేలకొండపల్లి గ్రామానికి చెందిన రాజపుత్ర గణేష్ (21) పట్టణంలోని భవానినగర్‌లో ఉన్న గణేష్ బావ కాసర్ల సత్యరాజు ఇంటికి ఉద్యోగం కోసం పని నిమిత్తం వచ్చి పట్టణంలోనే ఉంటున్నాడు.శనివారం ఇంటి వద్ద నుండి ఖమ్మం వెళ్లాలనుకుని బయలుదేరాడు.మేళ్లచెరువు వెళ్లే రహదారిపై వెళుతున్న క్రమంలో టర్నింగ్ వద్ద అధికవేగంతో వెళుతూ ఆగి ఉన్న లారీని తప్పించబోయే క్రమంలో రోడ్డు ప్రక్కన ఉన్న సిమెంట్ బ్రిక్స్ కంపెనీలో ఉన్న ట్రాక్టర్‌కు గుద్దుకొని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఎల్ఆర్ఎస్ కటాఫ్ డేట్ ఎప్పుడు..?

- రియల్ ఎస్టేట్ పడిపోవడంతో మందగించిన రెగ్యులరైజేషన్
- కట్ ఆఫ్ డేట్ నిర్ణయించకుండా ఇష్టం వచ్చినట్లు లాగిన్
- ముందుకు రాని దరఖాస్తు దారులు

నవతెలంగాణ-సూర్యాపేట

ఎల్ఆర్ఎస్ (లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) అనేది ప్రభుత్వం నిర్దేశించిన స్కీమ్.ఇందులో అనుమతి పొందని ప్లాట్లు, లేఔట్లు రెగ్యులరైజ్ చేసుకునేందుకు అవకాశమిస్తుంది. దీని కింద అప్లై చేయడానికి ,రెగ్యులర్ చేసుకోవడానికి ప్రభుత్వము ఒక కటాఫ్ డేట్ ని నిర్దేశిస్తుంది. కాగా ఎల్ఆర్ఎస్ కటాఫ్ డేట్ తెలియక దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు. స్కీమ్ ప్రారంభమైనప్పటి నుండి అనేక మంది దరఖాస్తుదారులు తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు ఆసక్తిని చూపుతున్నారు. అయితే ప్రభుత్వం తరచుగా కటాఫ్ డేట్ మార్చడం, సమయాన్ని పొడిగించడం లేదా చివరి తేదీ స్పష్టంగా తెలియకపోవడం వల్ల దరఖాస్తుదారులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 131మున్సిపాల్టీలు , నగర పాలక సంస్థలలో లే అవుట్ అనుమతి లేకండా కొనుగోలు చేసిన భూములను రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం 2022 లో కట్ ఆఫ్ డేట్ ను ప్రకటించింది.

ప్లాట్ల రెగ్యులరైజేషన్.....

ప్లాట్ యజమానుల నుండి రెగ్యులర్జేషన్ చేసుకునేందుకు గాను ఫిబ్రవరి 2022లో ప్రభుత్వం ల్యాండ్ పేపర్లను ఆన్లైన్‌లో అప్లోడ్ చేయించుకొని దరఖాస్తు ఫీజు క్రింద రూ.1000 వసూలు చేసుకున్నారు. ఆ దరఖాస్తులను రెగ్యులరైజేషన్ చేయుటకు అప్పట్లో కోర్ట్ కేసు వల్ల



నిలుపుదల చేసిన విషయం తెల్సిందే. కాగా వాటిని తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక 2020 లో ఎవరైతే రూ 1000 చెల్లించారో వారి ప్లాట్ లను రెగ్యులరైజేషన్ చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఇందుకు జిల్లా స్థాయి కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ని నియమించి మున్సిపల్ ,రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఎల్ 1,ఎల్ 2,ఎల్ 3 లాగిన్ లు ఇచ్చి వారి ద్వారా ప్లాట్ యజమాని ప్లాటును జియో ట్యాగ్ చేసేవారు.పై 3 లాగిన్ లలో క్లియరెన్స్ వచ్చాక రిజిస్ట్రేషన్ వాల్యూ పై 14శాతం పన్ను వేసి ఫీజు చెల్లించుకొని నియమ నిబంధనలు అర్హత వున్న వారికీ ప్రొసిడింగ్ లు జారీ చేయడం జరుగుతుంది.

పడిపోయిన రీయల్ ఎస్టేట్.....

తెలంగాణా లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వున్నపుడు వున్న రియల్ ఎస్టేట్ ,భవన నిర్మాణాల్లో ముందున్న పరిస్థితి నేడు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెనుకంజలో పడింది. ముఖ్యంగా నేడు మహానగరాల్లో, పట్టణాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆశించిన మేర జరగక పోవడంతో నిర్మాణము చేసిన గృహాలు అమ్ముడు పోక ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న గ్రహ యజమానులు నేడు రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు ముందుకు రావడం లేదు.అదేవిధంగా ప్రభత్వ ఉద్యోగుల బిల్లులు, కాంట్రాక్టర్ ల బిల్లులు ప్రభుత్వం నుండి రాక,ట్రెజరీ లాగిన్ లలో మూలుగుతున్నాయి. రియల్ ఎస్టేట్ రాష్ట్రంలో 60 శాతం మేర పడి పోయి వున్న ఈ సమయంలో ప్లాట్ లను రెగ్యులరైజేషన్ చేసుకోమని మున్సిపల్ అధికారులు ఎన్ని రకాల విజ్ఞప్తి చేసిన ప్రజల నుండి ఆశించిన పురోగతి కనబడటం లేదు. అసలు సమస్య ఇలా ఉంటే రాష్ట్ర స్థాయిలోని మున్సిపల్ ,టౌన్ ప్లానింగ్ అధికారులు, జిల్లా కలెక్టర్లు రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులను, రెవిన్యూ , ఇరిగేషన్ అధికారుల పై ఒత్తిడిలు పెట్టి దరఖాస్తులను పూర్తి చేయమని టార్గెట్ బెట్టి ఇబ్బందులు పెడుతున్నారు.కాగా అసలు ఎల్ ఆర్ ఎస్ ఫైల్స్ క్లియర్ చేయడానికి కట్ ఆఫ్ డేట్ నిర్ణయించకుండా ఇష్టం వచ్చినట్లు లాగిన్ లు ఇచ్చి క్లియర్ చేయమని అనడం ఎంత వరకు సమంజసం అని పలువురు ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా పురపాలక పరిపాలన సంచాలకులు, సీడీఎం, డీటీసీపీ అధికారులు కళ్ళు తెరచి 2020 లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు కట్ ఆఫ్ డేట్ నిర్ణయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆలోపు చేసుకోక పోతే సంబంధిత ప్లాట్ లపై ఆర్థిక లావాదేవీలు,భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడాన్ని రద్దు చేస్తే నే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లేకుండ రెగ్యులరైజేషన్ జరగడం తో పాటు ఆశించిన మేరకు ప్రభుత్వానికీ ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా మోసిన నర్సయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

నమ్మిన సిద్ధాంతం కోసం ఎంచుకున్న ఎర్రజెండాను తుది శ్వాస విడిచింతవరకు దించని ఆదర్శ కమ్యూనిస్టు పాశం నర్సయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాలులో నాగారపు పాండు అధ్యక్షతన ఆ పార్టీ సీనియర్ నాయకులు పాశం నరసయ్య సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఎర్రజెండా నీడలోనే ప్రజా పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మిన ఆయన ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) నిర్వర్తించిన అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారని కొనియాడారు. ఎంపీటీసీగా గెలిచి హుజూర్‌నగర్ పట్టణ అభివృద్ధిలో తాను భాగస్వామ్యం అయ్యారన్నారు.రైతులు పండించిన పంటకి గిట్టుబాటు ధర కోసం, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కావాలని, వ్యవసాయ కూలీలకు తగిన కూలి దక్కాలని, పేదలకు మెరుగైన వైద్యం అందాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరంతరం పోరాడిన యోధుడని కొనియాడారు. అనంతరం కాంగ్రెస్, సీపీఐ నాయకులు మాట్లాడుతూ పాశం నర్సయ్యను తాము స్ఫూర్తిగా తీసుకుని ప్రజల సమస్యల పరిష్కారం కోసం వచ్చేస్తామన్నారు.భవిష్యత్‌లో వారిని స్ఫూర్తి తీసుకొని ఐక్య ప్రజా ఉద్యమాలు నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న, నాయకులు గొట్టే.రామయ్య,మామిడి వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్‌రావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, ఎల్లావుల రాములు, రామరాజు, వీరబాబు, పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, శీలం శ్రీను, ఎస్‌కేయాకూబ్, అనంత ప్రకాష్, కె.నగేష్, వి.సైదులు,పి.హుస్సేన్,మాలోత్ బాలునాయక్, టి.యోనా, ఆర్.మురళి, జె.వెంకటేశ్వర్లు, సిహెచ్. వీరమల్లు, రాచమల్ల రామస్వామి, వీరబోయిన రవి, పాశంవెంకట్‌నారాయణ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామిని దర్శించుకున్న పటేల్ రమేష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక శబరినగర్‌లో ఉన్న అయ్యప్పను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వాములకు నిర్వహించిన భిక్ష కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. అయ్యప్ప స్వామి వారి దీవెనలు ఆశీర్వాదాలు సూర్యాపేట నియోజకవర్గం ప్రజలపై ఉండాలని కోరారు. 40 రోజులు భక్తితో నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామిని పూజించడంతో కుటుంబ సభ్యులకు, సమాజానికి స్వామి వారి కృప దక్కుతుందన్నారు.

డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం పట్ల హర్షం

- 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి ఎమ్మెల్యే మందుల



నవతెలంగాణ-తుంగతుర్తి

డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ది చేకూరిందని ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల యందు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందుకే ఎన్నడూ లేని విధంగా పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని హాస్టల్ గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40 శాతం పెంచడం జరిగిందని ఇందుకు సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డైట్ చార్జీలు ఏడేళ్లుగా కాస్మోటిక్ గత 16 ఏండ్లుగా పెరుగలేదన్నారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది హాస్టల్ సిబ్బంది దేనని స్పష్టం చేశారు. తాను కూడా గతంలో హాస్టల్లో ఉండి చదువుకున్నానని హాస్టల్ విద్యార్థుల బాధలు తనకు తెలుసునని అందుకే మెస్ చార్జీలు పెంచేందుకు తన వంతు కృషి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, తహసీల్దార్ దయానంద్, ఎంపీడీవో శేషు కుమార్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి, తిరుమలగిరి, నాగారం మండలాల మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, నరేష్, లింగయ్య మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈ నెల 7వ తేదీన లింగాల గ్రామంలో జరిగే సీపీఐ(ఎం) మండల మహా సభల జయప్రదం చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. శనివారం లింగాల గ్రామంలో ఇంటి ఇంటి ప్రచారంలో భాగంగా 1996లో సీపీఐ(ఎం) నుండి మొదటిసారి ఎంపీపీ అయిన నల్లపు రామంజమ్మ, శ్రీను దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ఎన్నో త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐ(ఎం)ను తెలిసో, తెలియకో వీడిన పూర్వ కమ్యూనిస్టులందరూ తిరిగి మాతృ సంస్థలో చేరాలని కోరారు. బూర్జువా వర్గ పార్టీలు అధికారం కోసం లేనిపోనీ వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాలు అమలు చేయలేక కుప్పిగంతులు పడుతున్నాయని విమర్శించారు. సీపీఐ(ఎం) అధికారం ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజా సమస్యలు తీసుకోని పోరాటాలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, శాఖ కార్యదర్శి బుచ్చిరాములు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-మునగాల

ఆర్‌జీఏ బాధితులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ నాయకులు, సామాజిక కార్యకర్త గంధం సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌జీఏ ప్రైవేట్ సంస్థలో ఆన్లైన్ ద్వారా లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ఆర్థికంగా మోస పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రంగా నష్టపోయిన బా ధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఆర్ జీఏ ప్రయివేట్ యాప్ సంస్థలో జిల్లాకు చెం దిన వారే అత్యధికంగా నష్టపోయారని చెప్పారు. మండలానికి చెందిన వారు పెద్ద ఎత్తున ఆర్ జి ఏ సంస్థలో అప్పులు తెచ్చి ప్రజలు పెట్టుబడులు పెట్టారని తెలిపారు. తీరా ఆర్‌జీఏ కంపెనీ నిర్వాహకులు యాప్‌ను ఎత్తివేయడంతో కోట్ల రూపాయల్లో ప్రజలు నష్టపోయారని తెలిపారు.సంస్థ నిర్వాహకులపై కలెక్టర్ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

- సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు



నవతెలంగాణ-అర్వపల్లి

సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దరూరి శ్రీయోగానంద లక్ష్మీ నరసింహ చార్యులు శనివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంను అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కి వలస వచ్చినవారు ఎమ్మెల్యేకు కోటరిగా వ్యవహరిస్తూ పార్టీకి నష్టం కలగజేస్తున్నారని, మొదటి నుండి పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఇంత ముందుకు ప్రకటించినట్టుగా పాలకుర్తి రాజయ్య కుటుంబ సభ్యులకే ఇవ్వాలని గుర్తు చేశారు. ఇట్టి సమస్యలపై పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ సానుకూలంగా స్పందించి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రెసిడెంట్‌కు ప్రత్యేక ధన్యవాదాలును తెలియజేశారు. వారితోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మొరపాక సత్యం, మండల సీనియర్ నాయకులు రత్నం సంతోష్‌లు ఉన్నారు.

డెలివరీ పేరుతో దోపిడీ

- పట్టించుకోని గ్యాస్ ఏజెన్సీలు
- సిలిండర్ పై 30 నుంచి 40 వరకు అధిక వసూలు
- పక్కదారి పడుతున్న సబ్సిడీ సిలిండర్లు
- వినియోగదారుల పేరిట బుక్ చేసి ఇతరులకు విక్రయం
- అక్రమార్జనే లక్ష్యంగా డీలర్ల నిర్వాహకం

నవతెలంగాణ-తిరుమలగిరి

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల దందా యదేచ్ఛగా సాగుతుంది డీలర్లు వినియోగదారుల పేరిట సిలిండర్లు బుక్ చేసి ఇతరులకు విక్రయిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై ఎవరైనా ప్రశ్నిస్తే పొరపాటు జరిగిందని దాటవేస్తున్నారు వినియోగదారులకు సబ్సిడీ జమ అవుతున్న సిలిండర్లను డీలర్లు ఇతరులకు అధిక ధరలకు అమ్ముతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు గృహ అవసరాల సిలిండర్లను హోటల్లు వాణిజ్య సంస్థలకు చేరవేస్తున్నారు. మరోపక్క డెలివరీ బాయ్స్ అదనపు వసూళ్లకు పాల్పడుతుండగా పౌరసరఫరాల సంస్థ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

వినియోగదారులకే ఆంక్షలు

వినియోగదారుడు కి గ్యాస్ సిలిండర్ కావాలంటే మొదట బుక్ చేసుకోవాలి ఆ తర్వాత డెలివరీ సమయాన ఓటిపి చెప్పాలి ఇదంతా సామాన్య వినియోగదారులకే వర్తిస్తుండగా కొందరు డీలర్లు ఇతరులకు మాత్రం ఎలాంటి ఆంక్షలు లేకుండా అమ్మేస్తున్నారని తెలుస్తుంది. ఏటా రెండు నుంచి మూడు సిలిండర్లు మాత్రమే బుక్ చేసుకునే వారిని లక్ష్యంగా చేసుకొని వారి పేరిట బుక్ చేసి ఇతరులకు బ్లాక్ లో విక్రయిస్తున్నారు.



జిల్లాలో మొత్తం గ్యాస్ కనెక్షన్లు

జిల్లాలో మూడు కంపెనీలకు చెందిన 13 సాధారణ డిస్ట్రిబ్యూటర్లు 12 గ్రామీణ విత్రక్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు. మొత్తం 25 ఏజెన్సీల పరిధిలో 1,66,508 సింగిల్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయి. 50,032 డబల్ సిలిండర్లు కనెక్షన్లు ఉన్నాయి. 11,851 దీపం కనెక్షన్లు, 51 వేల 359 సిఎస్ఆర్ కనెక్షన్ ఉండగా మొత్తంగా రెండు లక్షల 93,766 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. పట్టణాల్లో ఒక కుటుంబానికి ప్రతి నెలకు ఒక సిలిండర్ అవసరం పడుతుండగా గ్రామాలలో ప్రతి మూడు నెలలకు ఒక సిలిండర్ వాడుతున్నట్లు తెలుస్తుంది ప్రతినెల 25 ఏజెన్సీల ద్వారా ఒక లక్ష సిలిండర్లు జిల్లాలో సరఫరా అవుతున్నట్లు తెలుస్తుంది.

ఇష్టారాజ్యం

వాణిజ్య అవసరాల కోసం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ వినియోగించడానికి వీల్లేదు. కానీ ఆ సిలిండర్ల ధరలు ఎక్కువగా ఉండడానికి ఆసరాగా చేసుకున్న కొందరు డీలర్లు హోటల్ లకు డొమెస్టిక్ సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. తోపుడుబండ్లపై నిర్వహించే టిఫిన్ సెంటర్లు మొదలు హోటల్లు రెస్టారెంట్లో ఈ సిలిండర్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి ప్రస్తుతం మహాలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు 500 రూపాయలకే సిలిండర్ వస్తుండడం... కొందరు ఏటా రెండు నుంచి మూడు మాత్రమే వాడుతుండడంతో వారి పేరిట సిలిండర్లు బుక్ చేసి వాణిజ్య అవసరాలకు మళ్లించి డీలర్లు సొమ్ము చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది.

పట్టని పౌరసరఫరాల శాఖ

జిల్లా వ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల దందా ఏదేచ్ఛగా సాగుతున్న సంస్థ అధికారులు మాత్రం దృష్టి సారించడం లేదు. డీలర్ లెక్క పతనం లేకుండా డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు విక్రయిస్తున్న తనిఖీల మాటే ఎత్తడం లేదు. గ్యాస్ గోదాంలో కానీ ఏజెన్సీలో కానీ తనిఖీ చేసిన దాఖలాలు లేవనే చెప్పాలి. ఇదే అదునుగా డీలర్లు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ అడ్డు అదుపు లేకుండా దందా కొనసాగిస్తున్నారు.

డెలివరీ బాయ్స్ దందా

డీలర్ల వ్యవహారం ఇలా ఉంటే... సిలిండర్లు డెలివరీ చేసే సిబ్బంది తమ వంతుగా వసూళ్ల పర్వం సాగిస్తున్నారు. ఐదు కిలోమీటర్ల వరకు సిలిండర్ ను ఉచితంగా డోర్ డెలివరీ చేయాలి. 30 కిలోమీటర్లు అయితే 10 రూపాయలు అంతకుమించి దూరమైతే 15 రూపాయలు వసూలు చేసుకోవచ్చు. కానీ ఎక్కడైనా సరే సిలిండర్ తీసుకువస్తే చాలు 20 నుంచి 30 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మరుసటి నెల ఆలస్యం చేయడమ లేదంటే డోర్ లాక్ చేసి అని దాటవేయడం చేస్తున్నారని తెలుస్తుంది.

ఫిర్యాదులు అందితే చర్యలు తీసుకుంటాం :పౌరసరఫరాల అధికారి.

వినియోగదారులకు సంబంధం లేకుండా గ్యాస్ బుక్ చేసినట్లు డెలివరీ ఇచ్చినట్లు మెసేజ్ లపై ఫిర్యాదులు అందితే చర్యలు తీసుకుంటాం. ఇలా చేసే ఏజెన్సీలపై చర్యలు ఉంటాయి అలాగే డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడకుండా తనిఖీలు చేస్తున్నాం. ప్రభుత్వ నిబంధనల మేరకు గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయాలి.

లైంగిక వేధింపులపై కేసు నమోదు

కోదాడరూరల్: లైంగిక వేధింపులపై టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఐసీడీఎస్ సూపర్‌వైజరు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. దానిపై స్పందించి కేసు నమోదు చేశామన్నారు.

ముమ్మరంగా ఇంటింటి సర్వే కార్యక్రమం

నవతెలంగాణ-చిలుకూరు

ఇంటింటి సర్వేను ముమ్మా రంగా కొనసాగించాలని తహసీల్దార్ ధ్రువ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇంటింటి సర్వేను వీలైనంత త్వరలో మండల వ్యాప్తంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ మంత్రి ప్రగాడ సీతయ్య, గ్రామ కార్యదర్శి షరీపుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ మండల కార్యదర్శిగా హుస్సేన్



నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్

మండలపరిధిలోని అమరవరం గ్రామంలో సీపీఎం పార్టీ 8వ మండల మహాసభలో రెండవసారి మండల కార్యదర్శిగా పోసనబోయిన హుస్సేన్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మత్స్యకారుల, మత్స్యకార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ వారు అంచెలంచెలుగా ఎదిగి మండల కార్యదర్శిగా వారు రెండోసారి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పేద, మధ్య తరగతి కార్మిక వర్గాల సమస్యలపై నిరంతరం వారి సమస్యలపైన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ మండల మహాసభలో మండల కమిటీ సభ్యులుగా తంగేళ్ల వెంకచంద్ర, నూకల లక్ష్మీనరసమ్మ, కొప్పుల నాగమ్మ, చందాల భిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, సిద్దిల వెంకటయ్య, షేక్ ఖాసీం, షేక్ సైదా, మాదూరి నరసింహాచారి, యల్లంశెట్టి వీరస్వామి, బండి గోపి, ఆవుల సైదులు, నెట్టే వెంకటేశ్వర్లు, చింతకుంట్ల సైదయ్యతో 15 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

కార్తీక మాసం మొదటి రోజు అయ్యప్పలకు అన్నదానం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామ నివాసి కాటూరి వెంకటేష్ ధర్మపత్ని కుసుమ వారి కూతురు దీక్షిత కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా అన్న ప్రసన్న కార్యక్రమం గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో వందమంది అయ్యప్పలకు సన్నిధానంలో ఉన్న అయ్యప్ప స్వాములకు అయ్యప్ప స్వాములకు తీర్థప్రసాదాలు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవాలయ ప్రత్యేక తాంత్రిక పూజారి పల్ల శ్రీనివాస్ తాంత్రి:(దుబాయ్ శ్రీనివాస్ తాంత్రి) గడ్డిపల్లి, ఎర్రగుంట, ధూపహాడ్ ,లింగాల వివిధ గ్రామాల అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములకు మాలలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాటూరి వెంకటేష్ దంపతులు, మాలాధారణ స్వాములు పాల్గొన్నారు.

నేటికీ ప్రారంభం కానీ ధాన్యం కొనుగోళ్లు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య
- ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిరసన



నవతెలంగాణ-తుంగతుర్తి

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి నెల రోజులు కావస్తున్నా నేటికీ కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభం కాలేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు అన్ని రకాల ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తానని చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి కేవలం సన్నధాన్యానికే బోనస్ అంటూ చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. సన్నధాన్యానికి ఒకచోట, దొడ్డు ధాన్యానికి మరొకచోట కేంద్రాలు కేటాయించడం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజా పాలన అందించలేని ప్రభుత్వ పెద్దలు విదేశీ పర్యటనలు చేస్తూ కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు ఇప్పటికైనా నిజాలను గ్రహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్ మండల నాయకులు రాములు, మట్టపల్లి వెంకట్ మాజీ సర్పంచ్ సోమశేఖర్, కడారి దాసు, బల్లెం ప్రవీణ్, ఇసాకర్, ఐతరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

4న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-గరిడేపల్లి

హుజూర్‌నగర్ పట్టణంలో ఈనెల 4వతేదీన జరగాల్సిన ధర్మ విద్యను సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చలకూరి ప్రసాద్ కోరారు.శనివారం బొడిగె వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంజెఎఫ్ హుజూర్‌నగర్ ఎంఆర్‌పిఎస్, విశాఖ ఒగ్గు చింతలచెరువు బాబు, కొత్తపెల్లి సుధాకర్, పిట్ట రవి, పెద్ద శ్రీను, బుడిగ లాజర్,హాజరు, బుడగ సైదులు, మచ్చ సైదులు, ఎం.సైదులు, ఉపేందర్, చెరుకు మట్టయ్య, కొత్తపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | నవంబర్ 03, 2024 | www.navatelangana.com

పర్మిషన్ లేకుండా నడుస్తున్న పనీర్ తయారు కేంద్రం పై ఎస్ఓటీ పోలీసుల దాడి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్టలో ఎ లైసెన్స్ పర్మిషన్ లేకుండా నడుస్తున్న పనీర్ తయారు కేంద్రంపై ఎస్ఓటీ పోలీసులు దాడి చేశారు.మున్నా మియాను అదుపులోకి తీసుకొని విచారించగా ఫుడ్ లైసెన్స్ ట్రేడ్ లైసెన్స్ లేకుండా అపరిశుభ్ర వాతావరణంలో పెద్దఎత్తున పనీర్ తయారు చేసి సికింద్రాబాద్ పికెట్‌లో ఉండే ఉదయ్ అను పనీర్ డీలర్ ద్వారా మారెడ్‌పల్లి,అల్వాల్‌లో గల సంతోష్ ధాబా, ఖార్కానాలో గల శాంతి దాబా, ఇతర హోటళ్లకు విక్రయి స్తున్నట్టు విచారణలో తేలిందన్నారు.హోటల్ యజమానులు లైసెన్స్ లేని తయారుకేంద్రాల వద్ద ముడి సరుకులు కొనుగోలు చేయొ ద్దన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.



బొల్లెపల్లిలో మెడికల్ షాపులను తనిఖీ చేసిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో కలెక్టర్ ఆదేశాలనుసారం జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ అశ్విన్ కుమార్ శనివారం పలు మెడికల్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారుల యొక్క లైసెన్స్,కొనుగోలు, విక్రయ బిల్లులను పరిశీలించినట్లు, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 చట్టం నిబంధనలకు అనుకూలంగా లేని మెడికల్ షాపులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



రోడ్డెక్కిన అన్నదాతలు

- ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ధర్నా

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రజాపాలన రైతుల ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన పంటను ఎందుకు కొనుగోలు చేయడం లేదని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు.శనివారం రైతులు చేస్తున్న ధర్నాకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.రైతులు ఆరుగాలం కష్టపడి ఎండనకా వానకా చెమటోడ్చి వేలాది రూపాయలు ఖర్చు చేసి పండించిన పంటను మార్కెట్‌లో పోసి నెల గడుస్తున్నప్పటికీ ధాన్యం కొనుగోలు చేయడం లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అన్ని గ్రామాలలో కోతలు కోసి ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారన్నారు.మార్కెట్లలో సరైన సౌకర్యాలు లేకపోవడం, వరిధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి పట్టాలు లేకా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.గత పంట సందర్భంలో ధాన్యం కొనుగోలు వెనువెంటనే చేయకపోవడంతో వర్షాలు పడి ధాన్యం తడిసి మొలకెత్తడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి తక్కువ ధరకు అమ్ముకున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారుకాంగ్రెస్ మాజీవైస్ ఎంపీపీ పాక వెంకటేశం మాట్లాడుతూ.ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల వాగ్దానాలలో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి నేడు మాట మార్చి సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. దీని పూర్తిగా విరమించుకోవాలని రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ధాన్యం కొనుగోలు చేస్తున్న సందర్భంలో



ఎక్కడ కూడా రైతులకు నష్టం జరగకుండా చూడాలన్నారు.కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు వివిధ రకాల కారణాలు చూపి కోత విధించకుండా చూడాలన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇస్తూ క్వింటాలు ధాన్యానికి ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాటి సుధాకర్‌రెడ్డి,బత్తుల శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మెన్ కందాల భూపాల్‌రెడ్డి,పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ రాజారాంపై ఉన్నత విద్యాశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాంపై ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనకు రిజిస్టర్ పోస్టు ద్వారా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా లావుడియా రాజు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల వద్ద అదనపు ఫీజులు వసూలు చేస్తున్న ప్రిన్సిపాల్‌పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనకు ఫిర్యాదు చేశామన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులన నుండి తీసుకోవాల్సిన అడ్మిషన్ ఫీజులు, కళాశాల మరమ్మతులు ఇతర అవసరాల కోసం నిధులు లేవనే నెపంతో రెండో సంవత్సరం, మూడో సంవత్సరం విద్యార్థుల నుండి స్పెషల్ ఫీజుల పేరుతో,



టీసీ ఫీజు పేరుతో బలవంతంగా వసూలు చేస్తు న్నారని చెప్పారు.ఫీజులు ఇవ్వని విద్యార్థుల పట్ల బెదిరింపులకు పాల్పడు తున్నారని, ఎస్ఎఫ్ఐ దీన్ని ఖండిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుంకా ప్రిన్సిపాల్ రాజారాం విధులకు సైతం సక్రమంగా హాజరు కావడం లేదన్నారు.పై విషయాలన్నింటిని సమగ్రంగా విచారణ చేసి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, అధ్యక్షుడు కందుల నాగరాజు, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు భువనగిరి గణేష్, వడ్డెమాను విష్లవ్, మాదాని నవీన్, మొరిగాడి మౌర్య పాల్గొన్నారు.

ఎర్రంబెల్లి , బొల్లెపల్లి గ్రామాలను సందర్శించిన నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి, బొల్లెపల్లి గ్రామాలను నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు ఎస్ అర్జున్, ఎస్సు హైబులు శనివారం సందర్శించారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంలో జరుగుతున్న పనులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.గ్రామాలలో పెన్షన్‌దారులను, ఉపాధికూలీలను అడిగి వివరాలను తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యుల పనితీరు, రికార్డులను తనిఖీ చేశారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద చేయబడిన రోడ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమములో ఎంపీడీవో సీహెచ్.శ్రీనివాస్, ఎంపీఓ దినాకర్, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, ఏపీఓ బాలస్వామి, ప్లాంటేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ ఇనాయత్‌అలి, బొల్లేపల్లి పంచాయతీ కార్యదర్శి పద్మారెడ్డి, ఎర్రంబెల్లి పంచాయతీ కార్యదర్శి హేమలత, టెక్నికల్‌అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపి ఏపీఎం అంజయ్య పాల్గొన్నారు.

హాకీ జట్టుకు ఎంపికైన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి- భువనగిరి జిల్లా ఆలేరులోని ఖేలోఇండియా సెంటర్‌లో ఆర్.మురళి హాకీ కోచ్ ఉతమ శిక్షణ నిర్వహణలో భాగంగా జి.సందీప్, బి. సాయిగణేష్, ఎన్. సాయిగణేష్, జి.దుర్గాప్రసాద్, ఆర్.మణి. ఎస్‌జీఆఫ్ యు/17 హాకీ స్టేట్ టోర్నమెంట్‌కు గాను స్కూల్ గేమ్‌లకు ఎంపికయ్యారని తెలిపారు.ఎస్‌జీఆఫ్ యు/17 హాకీ స్టేట్ టోర్నమెంట్‌కు గాను స్కూల్ గేమ్‌లకు ఎంపిక కాబడిన విద్యార్థులకు ఈ నెల 5,6,7వ తేదీల్లో సంగా రెడ్డిలో ఉన్న అంబేద్కర్ స్టేడియంలో క్రీడలు నిర్వహించబడుతాయని తెలిపారు. విద్యార్థులను



ఉదేశిస్తూ ఇంకా ఉన్నత శికరాలకు అందుకోవాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందాలని ఆకాంక్షించారని,ఖేలో ఇండియా సెంటర్ ఆర్.మురళి హాకీ కోచ్ విద్యార్థులకు గేమ్‌లో మంచి మెళకువలు, మంచి శిక్షణ ఇవ్వాలన్నారు. యాదాద్రి- భువనగిరి జిల్లా నందు ఆలేరు లోని ఖేలో ఇండియా నందు శిక్షణా పొందుతున్న క్రీడాకారులు జాతీయ/ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనాలని, మెడల్స్ పొందాలన్నారు.ఈ కార్యక్రమ ంలో కార్యాలయ సిబ్బంది మురళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏఐటీయుసీ జిల్లాస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్ లో ఈ నెల 12న నిర్వహించనున్న ఏఐటీయుసీ జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎమ్‌డి.ఇమ్రాన్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1920 అక్టోబర్ 31న ముంబై మహానగరంలో ఆవిర్భవించిన భారతదేశ మొట్ట మొదటి కార్మిక సంఘం ఎఐటీయుసీ అన్నారు. నాటి నుండి నేటి వరకు కార్మికుల కోసం అనేక సంక్షేమ చట్టాలు సాధించిన ఘనత ఏఐటీయుసీకే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు పిల్లి శంకర్, వెంకటేష్, పాపగల్ల శంకరయ్య, టంగుటూరి రాములు, ఎర్ర యాదయ్య ఆరుట్ల నరేశ్, సత్తయ్య శ్రీశైలం, యాదయ్య పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో 12 స్పెషలిస్ట్ అవుట్ పేషెంట్‌సేవలు ప్రారంభం

నవతెలంగాణ-మోటకొండూర్

మోటకొండూరు ప్రాథమికఆరోగ్య కేంద్రంలో 12 స్పెషలిస్ట్ అవుట్ పేషెంట్ సేవలను శనివారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని ప్రారంభించారు. ఈరోజు డాక్టర్ శ్రీనివాస్ జనరల్ మెడిసిన్ అవుట్ పేషెంట్ సేవలు సివిల్ సర్జన్ భువనగిరిచేతుల మీదుగా ఓపీ సేవలను మండల ప్రజలకు అందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి వారం 3-4 రోజులు స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు అందుబాటులో ఉంటా యన్నారు.మండల ప్రజలు ఈ సేవలను ఉపయో గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ధికారి, సూపర్వైజర్ స్టాఫ్ ఇతర ఆరోగ్య వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.



నేడు జాతీయ విద్యుత్ వినియోదారుల దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

నేడు జాతీయ విద్యుత్ వినియోగ దారుల దినోత్సవం చౌటుప్పల్ విద్యుత్ డివిజన్‌పరిధిలోని చౌటుప్పల్,పోచంపల్లి,నారాయణపూర్ మండలాలకు సంబంధించిన వినియోగదారులు తంగడపల్లి రోడ్డులో గల విద్యుత్ కార్యాలయంలో పైమండలాలకు సంబంధించిన వినియోగదారులు ఏ విధమైన విద్యుత్ సంబంధిత సమస్యలు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని చౌటుప్పల్ డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్ తెలిపారు.ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జాతీయ కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పెట్రోల్,డీజిల్ ధరలు దగ్గించాలని,రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ AIRTWF-CITU జాతీయ కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం నేలపట్ల గ్రామంలో వాయుపుత్ర లారీ యూనియన్ సమావేశం రావుల ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి పాషాతో కలిసి ఆయన మాట్లాడారు.రవాణా రంగ కార్మికులకు నష్టం చేసే నూతన మోటార్ వాహన చట్టం-2019ని సవరించాలని, భారత న్యాయ సంహితలోని సెక్షన్ 106(1)(2) చట్టంలో పేర్కొన్న డ్రైవర్‌కు రూ.7 లక్షల వరకు ఫెనాల్టీ, పదేండ్ల వరకు జైలు శిక్ష అనే అంశాన్ని ఎత్తివేయాలని కోరారు. పెట్రోల్, డిజిల్ ధరలు అంతర్జాతీయ మార్కెట్ లో రోజు రోజుకు ధరలు తగ్గుతున్న మోడీ ప్రభుత్వం మాత్రం ధరలు తగ్గించడం లేదని విమర్శించారు.2014 లో ఒక బెరల్ ముడి చమురు ధరలు 105 డాలర్లు ఉండగా రూ.55 లీటర్ పెట్రోల్ అమ్మాలని కానీ నేడు ఒక బేరల్ ముడి చమురు 71 డాలర్లకు దొరకుతున్న పెట్రోల్ నేడు రూ.109 అమ్ముతూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.ట్రాన్స్‌పోర్ట్ కార్మికులపై సమస్యలపై



నవంబర్ 5 వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్,జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు,లారీ యూనియన్ నాయకులు కొరగోని శివ,చిన్నం బీరుమల్లయ్య,ఎన్నెమల్లసంజీవ,దుపాటి నర్సింహ,,గంగాపురం సైదులు,ఎరుకల సత్యనారాయణ,చిన్నం రమేష్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మూసీ నది ప్రక్షాళన అనివార్యం

- మూసీ నది పునర్జీవనం చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

అత్యంత మురికిగా మారి, మానవ, పశుపక్ష్యాదుల జీవన వ్యవస్థను తారుమారు చేస్తున్న మూసీ నదిని ప్రక్షాళన చేసి మంచినీటి నదిగా చేయడం అనివార్యమని, దీనికి ప్రతిఒక్కరూ మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ మండలంలోని నెమలి కాల్వ గ్రామం నుండి ఇంద్రపాలనగరం గుండా ప్రవహిస్తున్న మూసీనదిని స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ నదిని పునర్జీవింప చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు మానవుల, జంతువుల, పశుపక్షాదుల పరిరక్షణ కూడా జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీనది పునర్జీవన ఈ పథకం ఎంతో మేలైన పథకమన్నారు.ఈ మూసీ ప్రక్షాళన- పునర్జీవన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని సూచించారు.మురికిగా మారిన మూసి నీటి వల్ల ఇంద్రపాలనగరం గ్రామంలోని పెద్ద చెరువు (నిజాం కాలం నాటి రిజర్వాయర్) మురికిగా మరి కాలుష్యాన్ని వెదజల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ గర్దాసు సురేష్, మందడి గోపాల్‌రెడ్డి, మండల జానీ, రుద్రాల గోపాల్, చిన్నపాక స్వామి, చిన్నపాక ప్రభాకర్, వరికుప్పల రాజమల్లు, నక్క వెంకటేష్, మిర్యాల వెంకన్న మంటి మల్లేష్, గర్దాసు రాఘవులు, పలుగుల మల్లేష్, రాధారపు మహేష్, నల్లఎల్లేశ్, బట్టువిజయ్, పుట్టలనర్సింహ, ఉల్లె కృష్ణ, మేకలనరేష్, బంగారిగల్ల దాని, గార్దసు వేణు, రుద్రాల విక్కీ, పబ్బుమచ్చేందర్, కేససాయి, మొల్కసాయి, కేస సందీప్, పాల్గొన్నారు.



ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారులు స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-భువనగిరి

కలెక్టర్, మెజిస్ట్రేట్ ఎం. హనుమంతరావు ఆదేశానుసారం భువనగిరి పట్టణం లోని పలుహోటల్స్ పై మున్సిపల్ కమిషనర్ రామాంజనేయ రెడ్డి, వారి సిబ్బంది సహకారంతో శనివారం ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పరిశుభ్రత మరియు నియమాలు పాటించని హోటల్స్‌పై అప్పటికప్పుడు రూ.30,000 జరిమానా విధించారు.నోటీసులు జారీ చేశారు.హోటల్స్ వంటగదిని, స్టోర్ రూమ్, భోజనశాలలను పరిశీలించారు. కుళ్లిపోయిన ఆహార పదార్థాలను, కూరగాయలను, గమనించి అప్పటికప్పుడు చెత్తబుట్టలో వేయించారు.తాజా కూరగాయలను, ఎఫ్ ఎస్ ఏఐ గుర్తింపు పొందిన నూనె, పప్పులు, పిండి,మొదలగు పదార్థాల గడువు కాకముందే వాడాలన్నారు. తయారుచేసిన ఆహార పదార్థాలు ఈగలు, దోమలు, బొద్దింకలు పడకుండా శుభ్రంగా ఉంచాలని , నిల్వ ఉంచిన, కుళ్ళిన, ఆహార పదార్థాలను వాడకూడదన్నారు.తాజ ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



కులగణనతో సబ్బండ వర్గాలకు మేలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కులగణన సర్వేతో సబ్బండ వర్గాలకు మేలు చేకూరుతుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.మండలకేంద్రంలో శనివారం బీసీ కులగణనపై అవగాహనా కార్యక్రమం వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణనతో సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి రాజకీయంగా రిజర్వేషన్లలో ప్రాధాన్యత లభిస్తుందన్నారు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించే ఎన్యూమారేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించాలన్నారు. ఉమ్మడి నల్లగొండ ,వరంగల్, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు,ఎం పీవోలు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తారన్నారు. రిజర్వేషన్ల దామాషా ప్రకారం తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ నిర్వహిస్తున్న బహిరంగ విచారణలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మాట్లాడారు. కుల గణన ఇంటింటి కుటుంబ సర్వేపై ప్రజల భాగస్వామ్యంతో విజయ వంతం చేయాలన్నారు.డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి అధ్యక్షత జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి,ఏసీపీ పి.రమేశ్‌కుమార్, సీఐ కొండల్‌రావు, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, ఎస్సై రజనీకర్,భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఆలేరు మార్కెట్ కమిటీ పాలక వర్గం సభ్యులు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్, నీలం పద్మ, గంధమల్ల అశోక్ , ఏజాజ్,గాదె సోమిరెడ్డి,మల్లెల శ్రీకాంత్, తుంగకుమార్, ఎండి సలీం,దూడల రమేష్, గాదెపాక దీప, దూడల అనిత, పాము అనిత,వనజ రామ్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ , ఏసీపీలకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఏసీపీ రమేశ్‌కుమార్, సీఐ కొండల్ రావులను లారీ అసోసియేషన్ సభ్యులు, ఆలేరు పట్టణంలో శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించారు.బీర్ల ఐలయ్య వద్ద తమ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు .లారీలు నిలుపు స్థలం లేక,పెట్రోల్ బంక్‌లలో లారీలను నిలుపుకుంటే రాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలగుంపు లారీ బ్యాటరీలు ,డీజిల్ దొంగలిస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ సభ్యుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



5న ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నవంబర్ 5వ తేదీన ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. శనివారం పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.ఈనెల 5వ తేదీన ఇందిరాపార్క్ వద్ద ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్ (రాజా) భవన నిర్మాణకార్మిక సంఘం మండలఅధ్యక్షులు చేరాలలింగయ్య, కొండమడుగు బాలయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు కొండమడుగు సత్తయ్య, మల్లేష్, సహదేవ్, నాగయ్య, రమేష్, కిరణ్, కుమార్, భిక్షపతి, ప్రేమకుమార్, శ్రీను పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలోని బొర్రలగూడెం స్టేజీ వద్ద చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బీహార్ రాష్ట్రం నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన బానోతు కౌసల్య(40) మండలంలోని ఎస్.లింగోటం ఉంటుంది.ప్రమాదవశాత్తు శుక్రవారం రాత్రి మృతి ఎస్.లింగోటం నుంచి మల్కాపురం గ్రామానికి వెళుండగా బొర్రలగూడెం స్టేజీ వద్ద ప్రమాదవశాత్తు టీవీఎస్ ఎక్సల్ బైక్‌పై నుంచి కిందపడిపోయింది.ఆ సమయంలో వెనుకవైపు నుంచి వస్తున్న గుర్తుతెలియని వాహనం ఆమెపై నుంచి దూసుకెళ్లడంతో కృడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించారు. మృతురాలి కూతురు భానోతుజానకి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంపీ చామల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నూతన కలెక్టర్ ఎం.హనుమంతరావును కలెక్టర్ కార్యాలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువాతో ఘనంగా సన్మానించారు.పూలబొకే అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ,ఎంపీటీసీల పోరం జిల్లా ఉపాధ్యక్షులు ఆరె ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

అనాజీపురం, బొల్లెపల్లి పీహెచ్‌సీలను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ ఆకస్మికంగా బొల్లపల్లి ప్రాథమికఆరోగ్య కేంద్రం పరిధిలోగల అనాజిపురం పల్లె దవాఖానను సందర్శి ంచారు.ఈ సందర్శనలో పల్లెదవాఖానలో అందిస్తున్న12 రకాల ఆరోగ్య పరీక్షలు వైద్యసేవలపై ఆరా తీశారు.అనంతరం దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ,షుగర్ రోగులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లె దవాఖానలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించేలా విధులు నిర్వర్తించాలని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ విజయను కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మార్కెట్లకు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి


నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం అనాజిపురం గ్రామా ఐకేపీ, మార్కెట్ల ధాన్యం కొనుగోలుకేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) శాఖ వన్ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడారు.అనాజిపురం గ్రామంలో వరిపంటను కోసి ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారన్నారు.మార్కెట్లలో సరైన సౌకర్యాలు లేకపోవడం, వరిధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి పట్టాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోలు వెను వెంటనే చెయ్యకపోవడంతో వర్షాలు పడి ధాన్యం తడిసి మొలకెత్తడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి తక్కువ ధరకు దళారులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, ధాన్యం కొనుగోలుకేంద్రాలో ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల వాగ్దానాలలో వరిధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి నేడు మాట మార్చి సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. తూకంలో తరుగు తీయొద్దన్నారు.

డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులుగా కవిడె సురేష్

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ఈనెల 10,11వ తేదీలలో వలిగొండ మండలకేంద్రంలోని శివశక్తి ఫంక్షన్‌హాల్‌లో జరిగే డీ వైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ యువకులకు పిలుపునిచ్చారు. శనివారం మండలపరిధిలోని గోకారం గ్రామంలో సంఘం సమావేశం నిర్వహించి అనంతరం మహాసభల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు పాలక పార్టీలు అనేక వాగ్దానాలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించాయన్నారు.బీజేపీ అవలంబించే యువజన వ్యతిరేక విధానాల వలన ఉన్న ఉద్యోగాలు కోల్పోయి కొట్లది మంది యువకులు నిరుద్యోగుల య్యారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షకార్యదర్శులు దేశపాకబాబు, అనగంటి గణేష్, నాయకులు దేశపాకరవి, రావులమహేష్, కవిడేసుధాకర్, సిరిపంగిఎల్లయ్య తుర్కపల్లి సాయి,బుడిగే వెంకటేశ్, మల్లేష్, ఉపేందర్, రావులశ్రీకాంత్, నారి చందు పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్‌ను రామన్నపేట బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శనివారం ఆయన స్వగ్రామమైన మండలంలోని భోగారంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించి, సబ్ కోర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలతో కూడిన ఆల్బమ్‌ను ఆయనకు అందించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎ మజీద్, సీనియర్ న్యాయావాదులు పరాంకుశం,అశోక్‌కుమార్, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంత్‌గౌడ్, బార్ల డేవిడ్, నకిరేకంటి మొగులయ్య, నోముల స్వామి, దినేష్‌కుమార్, యాదాసు యాదయ్య , సుక్క శ్రవణ్‌కుమార్, దంతురి సత్తయ్య మామిడి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గోశిక స్వామి డిమాండ్‌చేశారు.శనివారం మున్సిపల్ కేంద్రంలోని 10వ వార్డులోని సీపీఐ(ఎం) పట్టణ కార్యాలయంలో లోకమోని మల్లేశం అధ్యక్షతన 10వ వార్డు శాఖ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుచేయడం లేదని విమర్శించారు. 15 సంవత్సరాల నుండి రేషన్‌కార్డు రాని నిరుపేదలు చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు.అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు అందించాలని డిమాండ్‌చేశారు. అనంతరం నూతనకమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కందగట్ల ఆనంద్, సహాయకార్యదర్శులుగా కలకుంట్ల శివ, లోకమోని మల్లేశం, కమిటీ సభ్యులుగా గోశిక సుమతి, దేప అలివేలు, చింతల మధుసూదన్‌రెడ్డి, కందగట్ల లలిత ఎన్నికయ్యారు.ఈ మహాసభలో పార్టీ సీనియర్ నాయకులు గోశిక కరుణాకర్, అంజయ్య, మలిగె ముత్యాలు, గుర్రం బాలయ్య జెల్ల శ్రీను, గజ్జెల రాజు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | నవంబర్ 03 , 2024 | www.navatelangana.com

ఎంబీబీఎస్ విద్యార్థికి మంత్రి కోమటిరెడ్డి చేయూత

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన పేద విద్యార్థి అయిన శశి ప్రకాష్ కు ఎంబీబీఎస్ సీట్ రావడంతో పేదరికంతో ఇబ్బందులు పడుతున్న శశి ప్రకాష్ విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన మంత్రి శనివారం తన నివాసానికి విద్యార్థితో పాటు తల్లిదండ్రులను పిలిపించుకున్నారు. విద్యార్థిని అభినందించి కోమటిరెడ్డి ప్రతి క్ ఫౌండేషన్ ద్వారా మొదటి సంవత్సరం అయ్యే ఖర్చును అందజేశారు ఎంబీబీఎస్ పూర్తి అయ్యే ఖర్చులను తానే భరిస్తానని వారికి మంత్రి వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసయ్య ,సింగిల్ విండో వైస్‌చైర్మెన్ బొంతల అంజిరెడ్డి, అంతటి సత్తయ్య,ఇబ్రహీం,నాతి స్వామి ,గుడిపాటి శివ ,సాయి, వెంకట వరప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.

సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రభుత్వం సర్పంచుల పట్ల వివక్షత చూపకుండా వారికి రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు గ్రామాలలో సర్పంచులు తమ సొంత ఖర్చులతో అప్పో సప్పో తెచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టారన్నారు. సర్పంచుల పదవి కాలం ముగిసి నేటికి 11 నెలలు గడుస్తున్న ప్రభుత్వం వారికి రావలసిన పెండింగ్ బిల్లుల ఊసే ఎత్తటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల బారం పెరిగి నేడు సర్పంచులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు.సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను చెల్లించి ,గ్రామపంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు.నవంబర్ 14 హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి దగ్గర పెద్ద ఎత్తున రాష్ట్ర సర్పంచుల సంఘం తరపున మాజీ సర్పంచులు 5000 మందితో ప్రభుత్వానికి నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.

ఒకే ఎన్నిక అంటున్న బీజేపీ ఒకే కులానికి ఒప్పుకుంటారా?

- రాజ్యాంగాన్ని మార్చే మోదీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి
- అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-నల్లగొండ క్లాక్‌టవర్

ఒకే ఎన్నిక అంటున్న బీజేపీ ఒకే కులానికి ఒప్పుకుంటుందా అని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు అన్నారు. శనివారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవన్ లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కులం మతం భాషా ప్రాంతం అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. ప్రాచీన మనువాద సంస్కృతి సైద్ధాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బీజేపీ భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగ రక్షణ కోసం సామాజిక శక్తులు సమైక్యం కావాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటుందని చెప్పారు భారత రాజ్యాంగం భారతీయులందరికీ అర్థమయ్యే రోజు రావాలన్నారు. కేవలం న్యాయ శాస్త్ర విద్యార్థులు న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం అర్థం కావడం ద్వారా దేశ ప్రజలందరూ మత చాందస మూఢవిశ్వాసాల మాటున ఉన్నారని చెప్పారు మత రాజ్యాలన్నీ చీకటి రాజ్యాలు అయితే భారత రాజ్యాంగం సర్వసత్తాక గణతంత్ర సామ్యవాద సోషలిస్టు భావాలను సంతరించుకుందన్నారు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్ బీజేపీ అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులని ప్రశ్నించిన మేధావులైన దబోల్కర్ పన్సారే కల్బుర్గి గౌరీ లంకేష్ ఇటీవల ప్రొఫెసర్ జి ఎన్ సాయి బాబా మరణానికి కూడా బీజేపీ ప్రభుత్వం హత్యగావించిందన్నారు.మతాన్ని దేవుని రాజకీయాలతో మిలితం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బిజెపి ఎంఐఎం వంటి మతోన్మాద పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయని



తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు .దేశ సమైక్యత సమగ్రతల కోసం లౌకిక విలువల కోసం నేటి యువతరం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం ఫెడరలిజం సామాజిక న్యాయం లౌకికత్వం నాలుగు మూల స్తంభాలను కాపాడుకోవాలన్నారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు. ఎస్సీలలో క్రిమిలేయర్ పెట్టాలనే వాదనను ఆయన తిప్పి కొట్టారు. ౦ అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగ యొక్క ఉన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు .ఆ సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. ఎస్సీలకు చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ఉపాధి కల్పించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి చూపాలన్నారు. దళిత అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొట్టు శివకుమార్ దైద శ్రీను కోడి రెక్క మల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు పెరిక విజయ్ కుమార్ బొల్లు రవీంద్ర కుమార్ వంటేపాక కృష్ణ ,జిల్లా కమిటీ సభ్యులు చిలుముల రామస్వామీ దండు రవి శివ లింగం వెంకటయ్య దోరేపల్లి మల్లయ్య రాజు,దిండి వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి

- సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్

నవతెలంగాణ-చౌటుప్పల్



గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలివ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ డిమాండ్‌చేశారు. శనివారం పట్టణకేంద్రంలోని సీఐటీయు కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) మండల జనరల్‌బాడీ సమావేశం శ్రీను అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తరాలు మారినా కార్మికుల తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వాలు మారినా కనీస వేతనం అమలుకు నోచుకోవడం లేదన్నారు.ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, సహజ మరణం చెందితే ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. నెలనెలా వేతనాలు ట్రెజరీ ద్వారా ఇవ్వాలని డిమాండ్‌చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కార్మిక వర్గం సంఘటితంగా ఉండి సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు భిక్షం, నాయకులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, మాంద్ర శ్రీను, గుడ్డేటి పాపయ్య, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం, మానసికోల్లాసం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో శనివారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత



పాఠశాల క్రీడామైదానంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడలు ఆలేటి బాలమ్మ మల్లయ్య జ్ఞాపకార్థం కుమారుడు ఆలేటి బాలరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు గణతంతుల మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను కూడా కబడ్డీ ప్లేయర్‌గా, క్రికెట్ ప్లేయర్‌గా రాణించానని చెప్పారు. ఓడినవారు గెలిచినట్టేనని, గెలిచిన వాళ్ళు కూడా కష్టపడి ఆడారని చెప్పారు.అండర్ 14 ,17 ఆలేరులో నిర్వహించినటువంటి ఆలేటి ఫ్యామిలీ వాళ్లకు, అదే విధంగా మా పూర్వ వ్యాయామ ఉపాధ్యాయులు నాగన్నలకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు.గతంలో క్రీడాకారులు కూడా ఉద్యోగ అవకాశాలు పొందారని, క్రీడలలో నైపుణ్యం ఉన్న వాళ్లకు కానిస్టేబుల్, ఎస్ఐ జాబులలో వివిధ రంగాల్లో అవకాశాలు పొందారని గుర్తు చేశారు.ఏసీపీ రమేశ్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలలో రాణిస్తూ జిల్లాకు దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.సీఐ కొండలరావు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.పూర్వపు క్రీడాకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి, ఎస్ఐ రజనీకర్,ఏజీఎటి సెక్రెటరీ విమల, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.మంజుల, వ్యాయామ ఉపాధ్యాయులు బాలరాజు, నాయకులు ఇల్లెందుల మల్లేశం, కే.సాగర్‌రెడ్డి, ఎజాజ్, పూర్వపు క్రీడాకారులు సీసా సత్తయ్య, మాదాని పిలిప్,కె శ్రీనివాస్, భాస్కర్, మహిళా నాయకులు నీలంపద్మ, వనజ, అనిత, క్రీడాకారులు పాల్గొన్నారు.

డీ40 ,ఎల్ 20 ఇండ్లూర్ ఏఎమ్మార్పీ కాలువ వద్ద ఆందోళన

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తిప్పర్తి మండలం మామిడాల గ్రామానికి చెందిన రైతులు డీ40, ఎల్ 20 ఇండ్లూర్ ఏఎమ్మార్పీ కాలువ వద్ద శనివారం ఆందోళన నిర్వహించారు. మామిడాల ఇండ్లూరు



సర్వారం, యాపల గూడెం, తదితర గ్రామాలకు ఎల్ 20 ద్వారా నీళ్ల అందివ్వ కుండా. ఇరిగేషన్ అధికారులు తాత్సర్యం చేస్తున్నారని రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు కాల్వ చివరి భూములకు నీరు అందివ్వాలనే పేరుతో మొదట ఉన్న గ్రామాలను.. ఎండబెడుతున్నారని ఆరోపించారు. గ్రామాల్లో మంచినీటి బోర్లు కూడాఎండిపోయినాయన్నారు. అధికారులు ఏ మాత్రం పట్టించుకోవట్లేదన్నారు. యాపలగూడెం సర్వారం, ఇండ్లురు గ్రామానికి ఉన్న తూములు కూడా తొలగించి ఆ గ్రామాల్లో చెరువులు నిండకుండా అధికారులు అడ్డుపడుతున్నారన్నారు. సొంత ఖర్చులతో తమ చెరువులు నింపుట కోసం ఏర్పాటు చేసుకున్న తూములను కూడా అక్రమమని తొలగిస్తే ఎలా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు అధికారులు పట్టించుకొని నీటి విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. బొల్లెద్దు వెంకన్న, శరత్ బాబు ,చెన్నకేశవులు ,నక్కనబోయిన శ్రీను, కొత్తపల్లి సైదులు, శ్రవణ్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని వెలిమినేడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, సిపిఎం మండల కార్యదర్శి అరూరి శ్రీను మాట్లాడుతూ వెలిమినేడు, చిన్నకాపర్తి గ్రామంలో ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి కొట్టుకుపోయిన ధాన్యంకు నష్టం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు రోజులైనా ఇంతవరకు అధికారులు తడిసిన ధాన్యం పరిశీలించలేదన్నారు. ఎంత నష్టం జరిగిందో పరిశీలించి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించలేదు కావున వెంటనే పిఏసిఎస్ పాలకవర్గం అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీచిన్నకాపర్తి గ్రామ కార్యదర్శి కోనేటి రాములు, రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు రూపని ఇద్దయ్య, వెల్మినేడు గ్రామ శాఖ కార్యదర్శి పంది నరేష్ ,గ్రామ శాఖ - 1కార్యదర్శి నాతి వెంకటరామయ్య ,గ్రామ శాఖ-3 కార్యదర్శి సురుకంటి మోహన్ రెడ్డి, దేశ బోయిన నరసింహ, ఆరూరి శంభయ్య, ఆడెపు రమేష్, పాపిరెడ్డి, చిన్నకాపర్తి గ్రామ శాఖ నాయకులు బొడ్డు నరసింహ, రుద్రారపు భిక్షం, వీరమల్ల చంద్రయ్య, వీరమల్ల వెంకన్న పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- మున్సిపల్ చైర్మెన్ రజిత శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని బాబన్ సాహెబ్ గూడెం, పద్మా నగర్ ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి మహిళలతో మాట్లాడి నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాబన్ సాహెబ్ గూడెం ప్రాథమిక పాఠశాలలను సందర్శించి వసతులను పరిశీలించారు. అక్కడ ఉన్న మురికి గుంతలోని నీటిని ఇంకుడు గుంతలోకి మళ్లించి అక్కడ దోమలు, ఈగలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి కి సన్మానం

నవతెలంగాణ-కోదాడటౌన్



డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి భవిష్యత్‌లో మరెన్నో ఉన్నతమైన పురస్కారాలు అందుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. శనివారం డీఎస్పీ శ్రీధర్‌రెడ్డికి కేంద్ర ప్రభుత్వం చేత ప్రతిష్టాత్మకమైన కేంద్ర హోం మంత్రి దక్షత పురస్కారం అందుకున్న సందర్భంగా శనివారం వారి కార్యాలయంలో అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సామాజిక సేవా రంగంలో వారు చూపిన ప్రతిభకు గుర్తింపుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి పురస్కారాలు అందజేయడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.భవిష్యత్‌లో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మెన్ రామినేని శ్రీనివాసరావు, ఆలిండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ కనగాల నాగేశ్వరరావు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆలేటి రాంబాబు,కోదాడ అసోసియేషన్ అధ్యక్షుడు తూనం కృష్ణ, యలమందల నర్సయ్య,మడతనపల్లి నర్సింహారావు, బగ్గా,భూక్యా బాబు, కృష్ణతేజ పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగని నాగన్నకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హైదరాబాద్ ఇందిరా కళావేదిక వారిచే ఫ్రెండ్స్ మినిస్ట్రీ వారిచే ఎక్సలెంట్ అవార్డును తీసుకున్న ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న కుశనివారం మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఇట్టి మల్ల సువార్త రాగం లింగయ్య మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా,హుజూర్ నగర్ నియోజకవర్గపరిధిలో పలు గ్రామాలలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ బడుగు, బలహీన వర్గాల వారికి అందుబాటులో ఉంటూ తన పరిధిలో సేవలందిస్తున్న ఎరగాని నాగన్నను వారు అభినందించారు.రాబోయే కాలంలో మరిన్ని బహుమతులను అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు ధనమూర్తి, అజమతుల్లా ,విజయకుమారి,నాగేశ్వర్‌రావు, శివలీల, సుబ్బరాజు, వీరమల్ల కాశయ్య, వీరలక్ష్మి, అచ్చిరెడ్డి, సత్యవతి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రం పరిశీలన

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలపరిధిలోని చిత్తాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ(ఎం) బృందం శనివారం పరిశీలించింది.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ చిత్తాపురం గ్రామంలో మార్కెట్‌లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్



చేశారు. రైతులు మార్కెట్లలోకి ధాన్యాన్ని తీసుకువచ్చి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నేటికీ కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షం వల్ల ధాన్యం మొత్తం తడిసి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నా రన్నారు.వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని చిత్తాపురం గ్రామంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని చిత్తాపురం గ్రామ రైస్ మిల్‌కు కేటాయించకుండా వలిగొండ మిల్లుకు కేటాయించారని దీంతో రైతులు కొంత ఇబ్బంది పడుతున్నారన్నారు. లారీల కొరత లాంటి అనేక సమస్యలతో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగడంలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చిత్తాపురం శాఖ కార్యదర్శి ఏటేల్లి నర్సింహ,గోపరాజుపల్లి శాఖ కార్యదర్శి ఏనుగులనర్సింహ, నాయకులు నాయకులు భూపతి రాములు,కందుల మచ్చగిరి,సర్వే వంశీ,ఏటేల్లి యాదయ్య,పద్మారెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తూనికలు, కొలతల ఇన్‌స్పెక్టర్

నవతెలంగాణ-బొమ్మలరామారం

ధాన్యం కొనుగోలు కేంద్రాలను యాదాద్రి భువనగిరి జిల్లా తూనికల కొలతల ఇన్స్పెక్టర్ కందగట్ల వెంకటేశ్వర్లు ఆకస్మికంగా శనివారం మండలంలోని నాగినేనిపల్లి, హాజీపూర్ ,మల్యాల,గ్రామాలలో ఉన్న వడ్ల కొనుగోలుకేంద్రాలను తనిఖీ చేశారు.అనంతరం మాట్లాడుతూ వడ్ల కొనుగోలు సకాలంలో చేయాలని వేయింగ్ మిషన్లు తూనికల కొలతల ఆఫీసర్ సర్టిఫై చేసిన వాటిపైనే తూకం చేయాలన్నారు.తూకం విషయంలో రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైస్ మిల్లర్ యజమానులు తరుగు విషయంలో ఇబ్బందులు పెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.అనంతరం మండలంలోని రైస్ మిల్లులను తనిఖీ చేశారు. చీకటి మామిడిలో ఉన్న తిరుమల నాధ వేబ్రిడ్జిని పరిశీలించారు. పీఏసీఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునగాల

ఇటీవల నేలమర్రి గ్రామానికి చెందిన భవనం నిర్మాణ కార్మికుడు షేక్ సైదా మృతి చెందారు. దీంతో సీఐటీయూ నేలమర్రి గ్రామ భవన నిర్మాణ కార్మికులు తమ వంతు సహాయంగా ఆయన కుటుంబానికి శనివారం రూ.10వేల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి సం ఘం అండగా వుంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికసంఘం నాయకులు కోలా ఆంజనేయులు, గంటవెంకటేశ్వర్లు, అల్లినాగరాజు, రమణయ్య, బచ్చలకూర వెంకన్న, గోవర్ధన్, సంజీవ్, రాజేష్, నాగేంద్రబాబు,ధనమూర్తి ఏసోబు, వెంకన్న పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ నిలిపివేయాలని హైకోర్టులో పిటిషన్

- కన్నా సిమెంట్ పై రిట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామరచర్ల మండలం గణేష్ పాడు వద్ద కొనసాగుతున్న పెన్నా (అంబుజ)సిమెంట్ రెండోసారి నిర్వహించనున్న ప్రజా అభిప్రాయ సేకరణ నిలిపివేయాలంటూ హైకోర్టులో రిప్ పిటిషన్ సోమవారం దాఖలు అయింది. సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలం శూన్యం పాడు గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్ నవంబర్ 12న జరపనున్న ప్రజా అభిప్రాయ సేకరణను నిలిపివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించాడు. కర్మాగారం ఏర్పాటు సమయంలో యాజమాన్యం ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చలేదని పిటిషనర్ పేర్కొన్నారు. కాలుష్యాన్ని అరికట్టడంలో ఫ్యాక్టరీ విఫలమైందని స్థానికులకు విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించారని పిటిషన్ లో పేర్కొన్నారు. సమీప గ్రామాల అభివృద్ధి కోసం విద్య వైద్య ఉచితంగా అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ పేర్కొన్నారు. నక్క శ్రీనివాస్ తరపున హైకోర్టు న్యాయవాది జి కరుణాకర్ రెడ్డి తన వాదనలను వినిపించనున్నట్లు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో పిటిషన్ న్యాయమూర్తి బెంచ్ మీదకి విచారణకు వస్తుందని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

నవతెలంగాణ-చింతపల్లి

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్ గాదరి జంగయ్య అన్నారు . శనివారం ఆయనమండలంలోని మాల్ గోల్కొండ సాకలిసేపల్లి కురుమేడు గొల్లపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. రాజ్యాంగ సవరణ ద్వారా చేయాల్సిన ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు ద్వారా తీర్పు ఇప్పించడాన్ని తీవ్రంగా ఖండించారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో మనువాదాన్ని అమలు చేయాలని కుట్ర చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో



ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేయడం తగదన్నారు. ఆ ఆలోచనను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆదివారం నల్గొండలో జరిగే మాల మహానాడు మహా గర్జన, మాల ఉద్యోగుల స్వామిమాన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ వ్యవస్థాపక సభ్యులు నల్లవెల్లి సదానందం, గోరటి సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-చివ్వెంల




ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డీసీఓ పద్మ సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సందర్శించి మాట్లాడారు. గోనె సంచులు, కాంటా మిషన్లు, తేమ శాతం చూసే యంత్రం, రైతులు ఇబ్బందులు పడకుండా మంచినీటి సౌకర్యం, ఇతర పనిముట్లను నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే ధాన్యం కాంటాలు వేస్తామని వెల్లడించారు. రైతులు వర్షాలకు ధాన్యం తడవకుండా పట్టాలు కప్పుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణారెడ్డి, వీరన్న పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఐకెపి కేంద్రాలలో తడిసిన మెలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి డిమాండ్ చేశారు. నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో వర్షాలకు తడిసి మెలకెత్తిన ధాన్యాన్ని ఆ పార్టీ



ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దాదాపు పది రోజులు గడుస్తున్న కాంటాలు వేయకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే సింగిల్ విండో,ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు తప్ప కాంటాలు వేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిగూడెం ఐకేపీ కేంద్రానికి దాదాపు 11వేల క్వింటాల ధాన్యం వస్తే కేవలం 550 క్వింటాల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న,దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి దండు శంకర్, బోల్లెదు సైదులు, దండు శంకరయ్య,దండశ్రీను పాల్గొన్నారు.

సింగం లింగయ్య మృతి బాధాకరం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-గుడిపల్లి

సింగం లింగయ్య మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని భీమనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ యువజన నాయకులు సింగం వెంకన్న తండ్రి సింగం లింగయ్య మృతి చెందారు. శనివారం గ్రామంలో నిర్వహించిన లింగయ్య దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు ఎలుగూరి వల్లపురెడ్డి, నాయకులు మునగాల అంజిల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మారుపాక భిక్షం, కంభంపాటి నరసింహ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఆదివారం ఏర్పాటు చేయడం జరిగిందని డివిజనల్ ఇంజనీర్ ఏ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా విద్యుత్ అధికారి బి ఫ్రాంక్లిన్ ఆధ్వర్యంలో ఉదయం 9:30 గంటల నుండి 12.30 గంటల వరకు జమ్మిగడ్డలో ఉన్న విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో (పిరమిడ్ కేంద్రం) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు పుర ప్రముఖులు తమ విద్యుత్ సమస్యలు అధికారుల దృష్టికి లిఖిత పూర్వకంగా తీసుకువచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

మంచినీటి సహాయకుల శిక్షణా తరగతులు

నవతెలంగాణ-చిట్యాల

మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంచి నీటి సహాయకుల శిక్షణా తరగతులు ఈ నెల 5 వరకు ఉంటున్నదని ఈఈ శాంతకుమారి తెలిపారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో చిట్యాల, నార్కెట్‌పల్లి మండలాలలో ఉన్న గ్రామ సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీటి సరఫరాలో నీటి వృథాలను పైప్ లైన్ లీకేజీలను మరమ్మతులను సకాలంలో పూర్తి చేసి పరిశుద్ధమైన తాగునీటిని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ నరసింహ ,ఎంపీడీవో జయలక్ష్మి, ఏఈలు అరుణ్ కుమార్ , సత్యం , గ్రామ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్ లో గల సబ్ డివిజన్ కార్యాలయంలో ఈనెల 3న ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగ దారులు తమ విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పి. నాగేశ్వరరావు తెలిపారు.

పందిరి నరసింహ కు ఘన నివాళి

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని మేటి చందాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పందిరి యాదగిరి తండ్రి పందిరి నరసింహ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరిత నగేష్ నరసింహ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం నవంబర్ 03, 2024 www.navatelangana.com

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రంలో పడి వ్యక్తి గల్లంతు



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టులో వ్యక్తి గల్లంతైన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ మండలంలోని అప్పాజీపేట గ్రామానికి చెందిన గుండాల శంకరయ్య(52) తన కుటుంబ సభ్యులతో కలిసి నేరడలో తన బంధువు ఇంటికి దీపావళి పండుగకు వచ్చారు. అనంతరం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులో నీటిని తిలకించేందుకు వచ్చి ఈత కొట్టేందుకు ప్రాజెక్టులోకి దిగారు. నీటి ప్రభావంఎక్కువగా ఉండడంతో లోపలికి కొట్టుకుపోయాడు. ప్రమాదవశాత్తు ఊపిరి ఆడక నీట మునిగి మృతి చెంది ఉంటాడని . మృతదేహాన్ని గాలిస్తున్నట్లు నార్కట్ పల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు.

హాలియా మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని చలకుర్తి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి హాలియా మార్కెట్ చైర్మెన్‌గా గత కొద్ది రోజుల క్రితం ప్రమాణం స్వీకారం చేశారు. శనివారం ఆయన సొంత గ్రామం చలకుర్తిలో యువశక్తి యూత్,గ్రామస్తుల ఆధ్వర్యంలో తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డితోపాటు కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ పెద్దలు కుందూరు జానారెడ్డి, జయవీర్ రెడ్డి, రఘువిర్ రెడ్డి,సహకారంతో చలకుర్తికి పూర్వవైభవం తీసుకొస్తానని తెలిపారు. చలకుర్తి ఎస్సి కాలనీలలో సీసీ రోడ్లు వేయిస్తానని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ తుమ్మల పల్లిలలిత వెంకట్ రెడ్డి, గగ్గేన పల్లి శాంభా రెడ్డి, మోహన్ రెడ్డి, మాలే శేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మందడి విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పిల్లి శంకర్, సల్ల హన్మంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో పొరపాట్లకు తావివ్వొద్దు

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ
కలెక్టరేట్/సూర్యాపేటకలెక్టరేట్/భువనగిరికలెక్టరేట్



ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సవ్యంగా నిర్వహించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం అయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఈ వానాకాలం ధాన్యం సేకరణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటికే కొన్ని జిల్లాలలో పెద్ద మొత్తంలో దాన్యం వస్తున్నదని, రానున్న నెల రోజులపాటు జిల్లా కలెక్టర్లు ధాన్యం సేకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. ఈ ఖరీఫ్ లో రాష్ట్రవ్యాప్తంగా 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే 20 వేల కోట్ల ధాన్యం సేకరణకు కేటాయించినట్టు చెప్పారు. ధాన్యం సేకరణలో భాగంగా ఈ సంవత్సరం కొత్తగా మిల్లింగ్ చార్జీలను పెంచడం జరిగిందని, సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్టు తెలిపారు. కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ తీసుకుని ధాన్యాన్ని కేటాయిస్తున్నట్టు తెలిపారు. పక్క రాష్ట్రాలలో 100కు 100 శాతం బ్యాంక్ గ్యారంటీ తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 7572 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రతిపాదించడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనట్లయితే తక్షణం ప్రారంభించాలని ఆదేశించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డి ఎస్ చౌహాన్ ధాన్యం సేకరణ పై పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రెవెన్యూ పి. రాంబాబు మాట్లాడుతు జిల్లాలో 266 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసామని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని అన్నారు. ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ సమావేశంలో డి ఎస్ ఓ రాజేశ్వర్, డిసిఓ పద్మజ,మెప్మా పిడి రేణుక,డియమ్ మార్కెట్,ఆదికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టర్ హనుమంతురావు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం నిల్వకు కొరత లేదని తెలిపారు.ఐకేపీ, పీపీసీ సెంటర్లకు వెళ్లి పరిశీలించామన్నారు.కొంతవరకు తేమ శాతం ఉండడంతో మిలర్స్‌తో మీటింగ్ నిర్వహించామన్నారు.తేమ శాతం ఎక్కువగా ఉన్న సెంటర్‌లో నిల్వ ఉంచకుండా ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తామన్నారు. జిల్లాలో స్టోరేజ్ కేపాసిటి ఉందని, ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.మిల్లర్ల దగ్గర నుండి ఏ సమస్య లేదని సూచనలు ఇచ్చిన ప్రకారం మిల్లర్లకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్,రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సివిల్ సప్లయి అధికారి వనజాత, జగదీష్ కుమార్, వ్యవసాయ అధికారి గోపాల్, మార్కెటింగ్ అధికారి సబిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నిరాహార దీక్ష

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని రామన్నపేట - కొమ్మయిగూడెం - సిరిపురం గ్రామాల మధ్యలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టే నిర్ణయాన్ని యాజమాన్యం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని వెల్లంకి గ్రామ అఖిలపక్షం, పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం గ్రామ పంచాయతీ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల్ల పెంటయ్య, టీడీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు నకిరేకంటి గణేష్ మాట్లాడుతూ సిమెంటు ఫ్యాక్టరీ వల్ల అన్ని రకాలుగా ప్రజలందరికి నష్టమే తప్ప ప్రయోజనం లేదని వారన్నారు. అన్ని రకాల పంటలు దుమ్ము ధూళి పేరు నాశనం అవుతాయన్నారు.గీత, చేనేత, గొర్రె మేకలపెంపకం, పాడి పరిశ్రమలు పూర్తిగా దెబ్బతింటాయన్నారు.ప్రజలకు చర్మవ్యాధులు, శ్వాసకోస వ్యాధులు, ఊపిరితిత్తులు దెబ్బతిని అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఆరోగ్యాలకు, ప్రాణాలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉన్నందున సిమెంట్ పరిశ్రమ యజమాన్యం వెంటనే ఆలోచన చేసుకొని వారి నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఇక్కడి ప్రాంత ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేదిక కో కన్వీనర్ మహమ్మద్ రిహాన్, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పోచబోయిన మల్లేష్, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు గుని రాజు, జనసేన మండల నాయకులు తూడి సంజయ్, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి అవనగంటి నాగేష్, టీఎస్ఎస్ఎఫ్ మండల నాయకులు కుర్మా మహేందర్, తీన్మార్ మల్లన్న టీం కాకి శ్రీకాంత్, కట్ట మహేందర్, గుర్రం మహేష్, బండ్ల హరిశ్, తాటిపాముల శ్రీకాంత్, టీఎస్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్, నకిరేకంటి గణేష్, ఫజిల్‌బేగ్, గునీ రాజు, నకిరేకంటి నరేందర్, అవనగంటి నాగేష్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, మాజీ ఎంపిటిసి తాటిపాముల శేఖర్ గౌడ్, అవనగంటి నాగేష్, కాంగ్రెస్ అధ్యక్షులు అయిటీపాముల పెద్దులు, గోశిక కొండలల్‌రెడ్డి, తాటిపాముల స్వామి, నకిరేకంటి రవీందర్, ఎడ్ల సురేందర్‌రెడ్డి, తాటిపాముల శ్రీశైలం, తాటిపాముల మహేష్, తాటిపాముల రాజు, కందాల రాములు, పోలు వెంకటరెడ్డి,తాటిపాముల నవీన్, వనంపురుషోత్తం, ఎక్కల్ దేవ్ దత్తు, తాటిపాముల నరేష్, ఆవనగంటి నాగేష్, అవనగంటి శ్రీను, తాటిపాముల మల్లేశ్, వనం వెంకటేష్, కొంగరిజానయ్య, కనతాల రాజశేఖర్‌రెడ్డి, దోద రవీందర్‌రెడ్డి, వనం హరీష్ , సండ్ల స్వామి, గోరిగే లింగస్వామి, జినుక వెంకటేష్, ఉపేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

15 రోజుల్లో బ్యాంకు గ్యారంటీ చెల్లిస్తాం

- జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఏకగ్రీవంగా అంగీకారం
- కలెక్టర్ కు సమర్పించిన అండర్ టేకింగ్ లు
- మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించండి
- జిల్లా రైస్ మిల్లర్ల సంఘం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వాన కాలం పండించిన ధాన్యం సేకరణ, కష్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) సకాలంలో చెల్లించేందుకు జిల్లా రైస్ మిల్లర్లు ఎట్టకేలకు అంగీకరించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కృషి ఫలించింది. జిల్లా కలెక్టర్ కోరిక మేరకు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఏకగ్రీవంగా అంగీకరించింది. శనివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో అలాగే కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్లతో, జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 -25 ధాన్యం సేకరణ, అలాగే కష్టం మిల్లింగ్ రైస్ విషయంలో పలు మార్పులు తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం, మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు పెంచడం, సిఎంఆర్ కేటాయింపుకు మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించడం వంటివి ప్రభుత్వం నుండి వచ్చిన కొత్త నియమాలని, వీటన్నిటి పై ఇదివరకే మిల్లర్లకు తెలియజేయడం జరిగిందని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సాధ్యమైనంతవరకు 2024-25 దాన్యం సేకరణకు సహకరించాలని, అలాగే ధాన్యం డెలివరీ చేయడంలో,సి ఎం ఆర్ పై సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దాన్యం కేటాయించిన 10 రోజుల్లో బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు అండర్ టేకింగ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు.

మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించండి

సీఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించాలని, అలాగే 10 రోజులు ఉన్న బ్యాంకు గ్యారంటీ అండర్ టేకింగ్ సమయాన్ని 15 రోజులకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న ట్రాన్స్పోర్ట్ బిల్లులు, మిల్లింగ్ చార్జెస్ చెల్లించాలని, ఇందుకు తాము ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంఆర్ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ లు రైస్ మిల్లర్ల తరపున ,తెలియజేశారు. అదే విధంగా బియ్యం చెల్లించే శాతాన్ని తగ్గించాలని మిల్లర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వీటన్నిటిపై సమీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు ధాన్యం పంపించిన 15 రోజుల్లో మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు సమ్మతించారు. ఆ విధంగా తక్షణమే అండర్ టేకింగ్ లు ఇవ్వాలని కలెక్టర్ కోరగా, రైస్ మిల్లర్లు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. అలాగే పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ పోర్ట్ చార్జీలు,మిల్లింగ్ చార్జీలు చెల్లించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగు తుందని ఆమె తెలియజేశారు. ఈ సమావేశానికి .అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ ,ఎల్ డి ఎం శ్రామిక్ ,నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో కానిస్టేబుల్ ఆత్మహత్య

- భార్యతో వివాదాలే కారణం
- మృతుడు యాదగిరిగుట్టలో ట్రాఫిక్ కానిస్టేబుల్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



భార్యతో గొడవల కారణంగా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం నల్లగొండ పట్టణంలోని పూజిత అపార్ట్‌మెంట్లో జరిగింది. నల్లగొండ టూ టౌన్ ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... కలుకూరి రవిశంకర్ (40) యాదగిరిగుట్టలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. నార్కెట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన రవిశంకర్ కు స్వాతితో 17 సంవత్సరాల క్రితం జరిగింది. స్వాతి నార్కెట్ పల్లి డిపోలో కండక్టర్‌గా పనిచేస్తోంది. కొంత కాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు ఉన్నాయి. శుక్రవారం రవిశంకర్ చెరువుగట్టులోని తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళాడు. శనివారం మధ్యాహ్నం నల్లగొండ పట్టణంలోని తన ఇంటికి వచ్చిన రవిశంకర్ బెడ్ రూమ్‌లో పడుకుంటానని చెప్పి లోపలికి వెళ్ళగా భార్య ఇద్దరు పిల్లలు హాల్లో ఉన్నారు. సాయంత్రం అయినా రవిశంకర్ బయటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆయన కోసం తలుపు కొట్టినా ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో బలవంతంగా తలుపులు తెరిచి చూడగా రవిశంకర్ ఉరివేసుకొని కనిపించాడు. మృతునికి బాబు, పాప ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..



చెత్త వాహనాల డ్రైవర్లను తొలగించొద్దు

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఆరేండ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న చెత్త వాహనాల ఆటో డ్రైవర్లను తప్పుడు జీవో పేరుతో తొలగించి వారి స్థానంలో కొత్త వారిని నియమించుకునేందుకు కుట్ర చేయడం అన్యాయమని తెలంగాణ మున్సిపల్ ఎంపాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం హుజూర్‌నగర్ మున్సిపాల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ చెత్త వాహనాల డ్రైవర్లు చేపట్టిన నిరసనలో ఆయన మాట్లాడారు.చెత్త బండి ఆటో డ్రైవర్లుగా పని చేస్తున్న ఎస్‌సి, బీసీ, ఎస్‌టి, మైనార్టీ వర్గాలకు చెందిన కార్మికులను పని నుండి తొలగించడం వల్ల వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ కార్మికుల పట్ల కపట ప్రేమ చూపుతుందని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, సంఘం అధ్యక్షుడు పాశం పుల్లయ్య, కార్యదర్శి మామిడి శేఖర్, పిట్ట సాయి, పార్థబోయిన సోమయ్య, బండి కనకారావు, శోభన్‌బాబు, కిరణ్, శౌరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కబ్జా కాకుండా సర్వే చేయించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం నుండి స్వాములవారి లింగోటం గ్రామానికి వెళ్లే రోడ్డును ప్రభుత్వ సర్వేయర్‌తో సర్వే చేయించి రోడ్డుకు ఇరువైపులా హద్దురాళ్లను నాటాలని కోరుతూ లింగోజిగూడెం గ్రామస్తులు ఆర్ఐ బాణాల రాంరెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో లింగోజిగూడెం వాస్తవ్యులు పాల్గొన్నారు.

వరి ధాన్యం దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రైతులు వరి ధాన్యం దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని ఏవో సుధారాణి అన్నారు. శనివారం, యాదగిరిగుట్ట మండలంలోని దాతర్‌పల్లి, రాళ్ల జనగాం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులు తమ ధాన్యన్ని తేమ శాతం చూసుకుని రావాలని తెలిపారు. 17 శాతం కంటే తక్కువ ఉండాలని తెలిపారు. రైతులు దళారులకు అమ్ముకోవద్దని తెలిపారు. రైతులు ప్రభుత్వానికి తమ ధాన్యాన్ని అమ్ముకుని మద్దతు ధర పొందాలని సూచించారు.

డీసెంబర్,2,3,4 తేదీల్లో ..
సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా మహాసభలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -శాలిగౌరారం



డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో మిర్యాలగూడలో సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడలో డిసెంబర్ 2న భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు సీతారాములు, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీని నివారించడానికి ,మతతత్వాన్ని ముందుకు రాకుండా ఇండియా బ్లాక్ ఏర్పాటు చేసి లౌకిక ప్రజాస్వామ్య విలువలతో కూడిన కూటమిని ఏర్పాటు చేసిందన్నారు. ఈ బీజేపీ సింగిల్ గా 400 స్థానాలు గెలుస్తా అని విర్రవీగిందని ఇవాళ ఇతరుల మీద ఆధారపడి పరిపాలన చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో జార్ఖండ్ ,మహారాష్ట్రలో కూడా బీజేపీ ఓడిపోవడం ఖాయమన్నారు. ఇక్కడ లౌకిక ఇండియా బ్లాక్ కమిటీ ఇక్కడ గెలుపుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి రాబోయే కాలంలో తెలంగాణలో కూడా రేవంత్ రెడ్డి, ఇండియా బ్లాక్ కమిటీ భాగంలో నైనా ఇక్కడ ప్రజా సమస్యల మీద సీపీఐ(ఎం) నిరంతరం పోరాడుతుందన్నారు. తెలంగాణలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలకు రైతు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఎకరాకు రూ. 7500 ఇవే కాకుండా ఇచ్చిన వాగ్దానాలు చాలా ఉన్నాయన్నారు. అవి అమలుకు నోచుకోవడంలేదన్నారు. ధరణి సమస్యలు కూడా పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే సంస్కరణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల సమస్యలను సత్కరమే పరిష్కారం చేసే విధంగా పూనుకోవాన్నారు. ఇక్కడ మూసి ఆయకట్టు ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలందరికీ కూడా విముక్తి కలిగించాలి, పెద్ద పెద్ద ర్యాలీలు చేస్తున్నారు.. ప్రజలు స్వాగతిస్తున్నారు కానీ, నిధులు తీసుకొచ్చి ఆధునీకరణ నల్గొండ జిల్లాలో కూడా చేయాల్సిన అవసరముందన్నారు. శాలిగౌరారం మండలంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఇక్కడ గెలిచినే పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్, తక్షణమే నిధులు తీసుకువచ్చి మండలాన్ని అభివృద్ధి చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా వరి, పత్తి గాని ప్రధానమైన పంటలు అకాల వర్షాల వల్ల ఐకేపీ సెంటర్లలో ధాన్యం, వర్షానికి తడిసి వడ్లు కాంట పెట్టే పరిస్థితి లేదన్నారు. దీంతో రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. కాంటా పెట్టినా కూడా మిల్లులకి అలెర్ట్ చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరును కనపడుతున్నదన్నారు. ఐకెపి సెంటర్లు పేరుకు 287 కేంద్రాలని ఓపెన్ చేస్తున్నామని ప్రభుత్వం గొప్ప చెప్పుకోవడం జరిగింది కానీ 120 కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభించి ఐకెపి సెంటర్లో సరిగ్గా కాంటాలు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంటాలు కాక వర్షాలకు ధాన్యం తడిసిందన్నారు. ప్రభుత్వం తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, మండల కమిటీ సభ్యులు మక్కా బుచ్చి రాములు, కల్లూరి లింగయ్య సిరిపంగి అంజయ్య, అంకర్ల కొమరయ్య, ఆకుల భద్రయ్య, సైదులు, శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ డీఈఓను డిస్మిస్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కమ్మంపాటి శంకర్

నవతెలంగాణ- క్లాక్‌టవర్



రాష్ట్రంలో ఎక్కడా లేనట్టుగా నల్లగొండ విద్యాశాఖలో ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లు వేస్తున్న నల్లగొండ డీఈఓను డిస్మిస్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి కమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేశ్‌తో కలిసి మాట్లాడారు. నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు అవసరం ఉన్న చోట నుంచి తీసి విద్యార్థులు లేని దగ్గర్ గారి వ్యక్తిగత అవసరాలు దృష్ట్యా ఉపాధ్యాయులు ఎక్కువ ఉన్న పాఠశాలల్లోకి ఉపాధ్యాయులను అక్రమంగా డిప్యూటేషన్ వేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని చెబుతుంటే అందుకు విభిన్నంగా నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. రాజకీయ నాయకుల్లో ఒత్తిళ్ల ముసుగులో డీఈఓ ఆఫీస్ కేంద్రంగా ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఎస్ఎఫ్ఐ గతంలో అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్ల దందా బంద్ కావాలంటే నల్లగొండ జిల్లా డీఈఓను స్థాన చలనం చేయాలని డిమాండ్ చేశారు. చాలా సంవత్సరాలుగా నల్గొండ జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డీఈఓ తన ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా దొడ్డుదారిలో ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు చేయడం వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే జిల్లా మంత్రి మరియు నూతన జిల్లా కలెక్టర్ స్పందించి విద్యాశాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అక్రమ డిప్యూటేషన్ల పై సమీక్షించి తగు చర్యలు తీసుకొని తక్షణమే నల్గొండ జిల్లా డీఈఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కిరణ్ నవదీప్, సాయి ,జెలేందర్ మున్నా జోసెఫ్, వంశీ, సిరివెన్నెల చరణ్ పవన్ పాల్గొన్నారు

సిమెంట్ కంపెనీలలో యువతకు ఉపాధి కల్పించాలి

నవతెలంగాణ-పాలకీడు

సిమెంట్ కంపెనీలలో స్థానికంగా ఉండే యువతకు ఉపాధి కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్ డిమాండ్ చేశారు.ఆ సంఘం 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో శనివారం జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సిమెంట్ కంపెనీలలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, నిబంధన ఉన్నా యజమాన్యాలు వాటిని అమలు చేయడం లేదన్నారు. స్కిల్‌సెంటర్‌ను ఏర్పాటు చేసి, శిక్షణ ఇచ్చి యువతకు నైపుణ్యాలు పెంచే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి నన్నే పోగు రమేష్, మాజీ నాయకులు పగడాల మాటేష్, జిల్లా నాయకులు కమల్ల కిరణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

దళితుల రాజ్యాధికారం కోసం మందకృష్ణ మాదిగ కలిసి రావాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

దళితుల రాజ్యాధికారం కోసం మందకృష్ణ మాదిగ కలిసి రావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ హితవు పలికారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టిన మాలల మహా పాదయాత్ర మహబూబాబాద్ జిల్లాలోనికి శనివారం చేరుకుంది. ఈ సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గంట సందీప్ తిరుమలగిరిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి మహబూబాద్‌కు వెళ్లారు. పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి గంట లక్ష్మణ్ మాట్లాడుతూ...దళితులను రాజ్యాధికారం దిశగా పయనించకుండా విచ్చినం చేసే ఊబిలోనే మందకృష్ణ మాదిగ ఉన్నారని మండిపడ్డారు. న్యాయ వ్యవస్థను కూడా ప్రభావితం చేసేలాగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దళితుల ఐక్యత కోసమే మాలల మహా పాదయాత్ర చేస్తున్నట్టు తెలిపారు. ఈ పాదయాత్రలో జలాల్ పురం గ్రామ శాఖ అధ్యక్షులు ఏరు శ్రీనివాస్, కార్యదర్శి కేషమల్ల కిష్టయ్య, తిరుమలగిరి మండల మాల మహానాడు నాయకులు గంట రవి,అరుణ్, దీపు,వీరేందర్, ప్రశాంత్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని చీమలగడ్డ ప్రాంతానికి చెందిన వంటిపాక కరుణాకర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. అవసరమైన వారికి కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో కి తేవాలని సూచించినట్లు తెలిపారు.

సర్వే పేరుతో ప్రాథమిక పాఠశాలల మూత సరికాదు

డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో ప్రభుత్వం సర్వే నిర్వహిస్తూ మధ్యాహ్నం పూట సెలవు ప్రకటించడం సరికాదని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య అన్నారు. శనివారం స్థానిక డీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బలోపేతం చేయవలసిన ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయడం మూలంగా ఉన్నత పాఠశాలలకు నమోదు కూడా తగ్గుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మధ్యాహ్నం ఇండ్లలో ఎవరు ఉండరని, సర్వేకు ఇది అనుకూల సమయం కాదన్నారు. ఉదయం పూటనే సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్వే నుండి ఉపాధ్యాయుల పూర్తిగా మినహాయిస్తే మంచిదన్నారు. సాధ్యం కాకపోతే ప్రతి పాఠశాల నుండి 50 శాతానికి మించకుండా ఉపాధ్యాయులను ఉదయం 7నుండి 11వరకు సర్వేకు ఉపయోగించుకుని తిరిగి పాఠశాలకు వచ్చేలా బోధనకు ఆటంకం కలుగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి వి రావ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం దశరథ రామారావు, పి వెంకటేశ్వర్లు, కె యోగానంద్, జిల్లా ఉపాధ్యక్షులు కె వేణు, జె. రమణ, జిల్లా కార్యదర్శులు సిద్ధిక్ పాషా, టి ప్రభాకర్, బి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ సాంస్కృతిక సేన తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా నరేష్ ఎంపిక

నవతెలంగాణ-నాగారం

టీపీసీసీ సాంస్కృతిక సేన తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులుగా మండలపరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన వంగూరి నరేష్‌ను ఎన్నుకున్నట్టు టీపీసీసీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారానికి రావడానికి సాంస్కృతిక విభాగం తనవంతుగా ఎంతో కష్టించిన ఫలితమన్నారు.నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై పెనుభారాలు మోపుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంటే ప్రజా సమస్యలపై పది సంవత్సరాలు నిత్యం కాంగ్రెస్ ప్రజల పక్షాన ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తున్న సందర్భంలో టిపిసిసి సాంస్కృతిక సేన అగ్రభాగాన ఉండి ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతం కోసం ౨ అహర్నిశలు పనిచేసిన విధానాన్ని చూసి నాకు ఈ అధ్యక్ష పదవి ఇచ్చిన కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే మందుల సామేలు, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఈటూరు కాంగ్రెస్ గ్రామనాయకులు చింతల రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యకు ధన్యవాదాలు తెలిపారు.తనకు ఈఅధ్యక్ష పదవి ఆదేశాలు జారీ చేసిన టీపీసీసీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజకవర్గంలో పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడంలో సాంస్కృతిక రంగంగా నావంతు పాత్ర అగ్ర భాగాన ఉంటుందని తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి: ఆనంద్

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం ఉమ్మడి మండలంలోని గట్టు నెమలిపూరం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో రాజ్యాంగ విరుద్ధమైన,లౌకికత్వ వ్యతిరేక కార్యకలాపాలను చేపడుతుందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేసి ప్రజల పైన భారాలు మోపుతుందన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు నెమలి పూరం శాఖ కార్యదర్శి రుద్రాక్షి వెంకటేశ్వర్లు,కమిటీ సభ్యులు సిహెచ్ సత్యనారాయణ, సిహెచ్ వెంకట్ రాములు, రమేష్, రాములు,నాగయ్య, అంజయ్య, మంగమ్మ, గణేష్, కొండల్,వెంకులు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు నకిరేకల్‌లో ఉచిత కంటి పరీక్ష శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు మాక్స్ విజన్ శ్రీ మహాలక్ష్మి సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 4 న ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వి. రామలింగం, కార్యదర్శి కందుల సోమయ్య తెలిపారు. కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా నిర్వహించ బడునని తెలిపారు.

సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

నల్గొండ కలెక్టరేట్ : ఈ నెల 6 నుండి నిర్వహించనున్న సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విషయమై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో ఇదే విషయమై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఆదేశాల ప్రకారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వే ఎన్యుమరేటర్లుగా



తీసుకోవడం జరుగుతుందని, ఇందుకుగాను జిల్లాలో ఉన్న ఎస్జిటి ఉపాధ్యాయుల జాబితాను తక్షణం సమర్పించాలని డిఈఓ ను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు జిల్లాలో మొత్తం 4వేల మంది ఎన్యుమనేటర్లు అవసరం కాగా, సుమారు 2800 మంది టీచర్లు అందుబాటు లో ఉన్నారని, ఇదివరకు గుర్తించిన ఎన్యు మరేటర్లలో ప్రతిభ కలిగిన వారిని ముందుగా సర్వేకు నియమించి తక్కిన వారిని ఎన్యు మరేటర్లు గా తీసుకోవాలని, ఎన్యు మరేటర్లకు ఇచ్చేందుకు తిరిగి గుర్తింపు కార్డులను తయారు చేయాలని, స్టిక్కర్లు అన్నిటిని మరోసారి ముద్రించి సిద్ధం చేసుకోవాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. సీపీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఆర్డిఓ అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ఈ డి ఎం దుర్గారావు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అంతకుముందు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల టీచర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

కుల గణన చేయడాన్ని ఆహ్వానిస్తున్నాం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6వ తేదీ నుంచి కులగణన చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం జిల్లా కేంద్రంలోని బొమ్మగాని ధర్మం బిక్షం భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1931వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కుల గణన చివరిదని, అప్పటినుంచి ఎన్నికైన అన్ని ప్రజా ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూ కాలం వెళ్ళబుచ్చారని, దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక విధాలుగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంతో పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడం ద్వారా ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వాలు ఇటీవల కాలంలో బీహార్లోనూ ఆంధ్రప్రదేశ్లోనూ బీసీ కుల గణన చేపట్టారని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి కుల గణన చేపట్టడం హర్షనీయం ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడాస్పందించి 2025 సంవత్సరంలో జరగనున్న జనగణలలో కుల గణన చేపట్టాలని, కులగణన తర్వాత ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులతో పాటు చట్టసభల్లో కూడా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.వాస్తవానికి భారతదేశంలో 2021 ప్రారంభంలోనే జనగణన చేపట్టాల్సి ఉండగా కోవిడ్ మహమ్మారి విజృంభించడం వల్ల జనగణన వాయిదా వేశారని 2011లో జనగణన చేశారని ఆ తర్వాత మళ్లీ జనాభా గణన జరగలేదని వివిధ రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు నిరంతరం జనాభా గణ జరపాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అలాంటి చర్యలు చేపట్ట పోవడం విచారకర ఆయన అన్నారు. ప్రభుత్వాలు ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రకాల కాంట్రాక్టు లలో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

సీపీఐ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

ఈనెల 7నుంచి సీపీఐ సభ్యత్వం నమోదు

సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

నవ తెలంగాణ- క్లాక్ టవర్

సామ్రాజ వాదం,భూస్వాములు పెట్టబడుదారులకు వ్యతిరేకంగా అసమానత్యాగాలు చేసిన సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించె శతవార్షికోత్సవాలలో కార్మికులు, రైతులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ నల్లగొండ జిల్లా సమితి కౌన్సిల్ సమావేశం స్థానిక మగ్దూమ్ భవన్ లో జరిగింది. సమావేశానికి పల్లా వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని రాజకీయ, ఆర్థిక, సామజిక రంగాలలో సిపిఐ తమ పాత్ర పోషిం చిందన్నారు. దున్నేవానికి భూమి,గీసే వానికి చెట్టు అని నినాదంతో దేశవ్యాప్తంగా భూ అక్రమఉద్యమాలకు సీపీఐ నాయకత్వం వహించిందన్నారు. ఇంతటి సుధీర్ఘపోరాట చరిత్ర కలిగిన సిపిఐ వంద ఏండ్లలో అడుగుపెడుతున్న సందర్భంగా నవంబర్ 7నుంచి సిపిఐ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపడుతుందని తెలిపారు.సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఆరుగాలాలు కష్టపడి పంటలు పండించిన రైతులకు తమ పంటను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను హడావుడిగా ఏర్పాటు చేసినప్పటికీ ఏ ఒక్క కొనుగోలు కేంద్రాల్లో కాంట పెట్టి పత్తి కొనుగోలు చేసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులు గురి చేస్తే మధ్య దళారులు వాటిని ఆసరా చేసుకుని తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి మోసం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిదంగా వరి రైతుల కష్టాలు వర్ణాతిరంగా మారిందన్నారు అకాల వర్షాలతో తడిసిన ధాన్యంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో అవస్థలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. సమావేశానికి సిపిఐ నాయకులు ఉజ్జిని యాదగిరి రావు అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్ అంజయ్య చారి,బి.వెంకట్ రమణ, బొల్గురి నర్సింహా,గురిజ రామచంద్రం, టి వెంకటేశ్వర్లు,బొడ్డుపల్లి రామలింగయ్య తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్ : సీపీఐ ఆవిర్భవించి వందేండ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల తొమ్మిదవ తేదీన హుజూర్‌నగర్ పట్టణంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గన్నా చంద్రశేఖర్ తెలిపారు.శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.వామపక్ష పార్టీలు మొదటి నుంచి కూడా ప్రజా సమస్యలను ఎజెండాగా చేసుకుని పోరాటం చేస్తున్నాయన్నారు.నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల వెంటనే పార్టీ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్లవుల రాములు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్, పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అలుగుబెల్లిని గెలిపించాలి

నవతెలంగాణ-మోతె

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల శాసన మండలి ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా, ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ మోతె మండల శాఖ నాయకులు శనివారం మండల పరిధిలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డి లాలు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ పక్షపాతి, విద్యారంగం మీద పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి, నిజాయితీ, నిబద్ధత గల వ్యక్తి అయిన ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వ్యక్తి, నిరంతరం విద్యారంగం బాగు కోసం తపించే వ్యక్తని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. అలాగే ఉద్యోగులకు రావసిన నాలుగు డి.ఎ లను తక్షిణమే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల మీదే భారం వేయకుండా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు కూడా ఎన్యుమరేటర్లుగా, సూపర్వైజర్ లుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి. నరేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, మారయ్య, రాంబాబు, కోటేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలపరిధిలోని ధర్మారం, చౌల్లరామారం, కోటమర్తి, అడ్డగూడూరు గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి శాసన సభ్యులు ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అని అన్నారు. సన్నాలకు రూ.500 బోనస్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు.రైతులు ధాన్యం కొనుగోలుకేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలనీ, దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి చెడె చేంద్రయ, పాశం సత్యనారాయణ, ఏఓ, ఏఈఓ, అధికారులు ప్రజప్రతినిధులు, ఏపీఎం వెంకటేశ్వర్లు, సీసీలు యాదయ్య, ప్రసాద్, వీబీకేలు, హమాలీలు,రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు మర్యాల విద్యార్థులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్రస్థాయి 'ఖో ఖో' పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో 9 వ తరగతి చదువుతున్న కాటం శ్రేష్ఠ, జగ్గారి హరిష్మా ఎంపికైంది.ఈ నెల1న సూర్యాపేట,నల్లగొండ, యాదాద్రి భువనగిరి,ఉమ్మడి జిల్లా అండర్ 14 విభాగంలో 'ఖో ఖో' పోటీలకు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మర్యాల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి 'ఖో ఖో' పోటీలకు సెలెక్టయ్యారు.ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మలా జ్యోతి శనివారం వెల్లడించాడు.క్రీడా సమాఖ్య కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 3,4,5 న నిర్వహించే 68వ రాష్ట్రస్థాయి అండర్ 14 బాలికల ఖోఖో పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మలా జ్యోతి, మండల విద్యాధికారి రోజరాని,పాఠశాల ఏఏపీసీ సభ్యులు,పీడీ గోపాల్,పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీకాంత్, స్వరూపరాణి, సిద్దులు, రాజు, ముఖిద్, రవీశ్వర్, సుజాత, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, సుష్మ, భవాని ఎంపికైన విద్యార్థులను బృందం, గ్రామ ప్రజలు అభినందించారు.

దరఖాస్తు నమోదు ప్రక్రియకు నూతన మార్గదర్శకాలు జారీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల యందు చదువుచున్న విద్యార్థినీ / విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు (ఫ్రెష్) కోసం కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్‌లో దరఖాస్తు నమోదు ప్రక్రియకు నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి యం జయపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు నమోదును ప్రక్రియను పూర్తి చేయడానికి (3) దశలు ఉంటాయి. డెమో అతంటికేషన్: డెమో అతంటికేషన్ ప్రక్రియ కాకపోతే దరఖాస్తు ప్రక్రియ ఆగిపోతుందన్నారు. అందుకు ఎస్సెస్సీ మెమో ప్రకారం ఆధార కార్డులో పేరును అప్డేట్ చేయించడానికి విద్యార్థులు మీ సేవ (ఆధార్) కేంద్రానికి వెళ్లి సరిచేసుకోవాలన్నారు.అప్పుడు 12 అంకెల ఈ పాస్ ఐడి జనరేట్ అవుతుందనారు. బయో మెట్రిక్ అతంటికేషన్:- డెమో అతంటికేషన్ ప్రక్రియ పూర్తి ఐన అనంతరం ఆధార్ బయో మెట్రిక్ /ఐ ఆర్ ఐ యస్ ని ధరకాస్తుదారు మీ సేవ యందు సమర్పించాలి. ఇందు కోసం మీ సేవలో ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.కంప్లీట్ రిజిస్ట్రేషన్:- విద్యార్థినీ / విద్యార్థులు దరఖాస్తు ఫారాన్ని మొత్తం నింపిన తర్వాత రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. పూర్తయిన అనంతరంఅట్టి దరఖాస్తు ఫారం ప్రింటును ధృవీకరణ కోసం కళాశాలలో సమర్పించాలని కోరారు. విద్యార్థినీ / విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొనబడిన (3) దశల ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు.2024-25 సంవత్సరమునకు మన జిల్లా టార్గెట్ 3730 విద్యార్థులు కాగా ఇప్పటి వరకు టోటల్ కంప్లీట్ రిజిస్ట్రేషన్ ఐనవి 299 మాత్రమే, అందువలన కళాశాల యాజమాన్యాలు విద్యార్థినీ / విద్యార్థుల ఉపకారవేతనాల నూతన నమోదు ప్రక్రియ గురించి అవగాహన కల్పించి 100 శాతం జరిగేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు.విద్యార్థుల యొక్క బ్యాంక్ అకౌంట్ వివరములు తప్పనిసరిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆధార్ లింక్ అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ పోస్ట్ మెట్రిక్ (ఫ్రెష్) కోసం ఈ-పాస్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్లు 9491549747, 9346159092, 7981789766 ని తెలిపారు.

రైతు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీ పట్టణంలో ఐకెపి పిఎసిఎస్ ద్వారా ఏర్పాటు వరి ధాన్యాన్ని కొనుగోలుచేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులు నెల రోజుల నుంచి వరి ధాన్యాన్ని ఐకేపీ సెంటర్‌కు తీసుకువచ్చి ఇంతవరకు అధికారులు రాకపోవడం ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యంగా కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు.దీపావళి పండుగ సందర్భంగా మూడు రోజుల నుంచి వర్షానికి వరి ధాన్యం తడిసి మొలకెత్తుతుందన్నారు.హుస్నాబాద్, బొమ్మాయిపల్లి రైల్వేస్టేషన్ దగ్గర తడిసిన మొలికెత్తిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటికే దళారులకు రూ. 1900 నుండి రూ.2000 కే రైతులు అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్న దొడ్డు ధాన్యానికి రూ. 500 బోనస్ గిట్టుబాటు ధర ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు సన్నుడ్లుకు మాత్రమే రూ. 500 బోనస్ ఇస్తానని చెప్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, పట్టణ కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, కల్లూరు నాగమణి, పట్టణ నాయకులు దండుగిరి, బొమ్మాయిపల్లి శాఖ కార్యదర్శి బండి రవి, బండి వెంకటేశం, వల్లపు సత్తయ్య, లక్ష్మమ్మ బండి నర్సింహ, గుజ్జు సుక్కయ్య, బుడిగే పద్మ, గుజ్జు కనకమహాలక్ష్మి, బుడిగే మల్లేష్, రైతులు పాల్గొన్నారు.



వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని సర్వేలు గ్రామంలో గుజ్జ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని శనివారం గుజ్జ పీఏసీఎస్ చైర్మెన్ దోడ యాదిరెడ్డితో కలిసి డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ సందర్భంగా గుజ్జ పీఏసీఎస్ చైర్మెన్ దోడ యాదిరెడ్డి మాట్లాడారు.తూకం వేసిన రైతు ధాన్యాన్ని ట్రాన్స్ పోర్ట్ ఇబ్బంది లేకుండా వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని కోరారు. రైతుల సౌకర్యార్థం సర్వేలు గ్రామంలో వ్యవసాయ సహకార బ్యాంకు బ్రాంచి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి పావని, పీఏసీఎస్ డైరెక్టర్లు గుత్తా శ్రీధర్‌రెడ్డి, సర్వేల మాజీ సర్పంచ్ కట్టెల భిక్షపతి, ఎంపీటీసీ నర్సింహ, రైతులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.



ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులకు ..

అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించాలి

● కలెక్టర్ హనుమంతురావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ధరణి మాడ్యూల్స్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లకు మార్గనిర్దేశం చేశారు.ధరణి, మీసేవ, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, ఓటరు నమోదుపై రివ్యూ నిర్వహించారు.రెవెన్యూ యాంత్రాగం జరగకుండా, ప్రధాన భూమిక పోషించాలన్నారు. ధరణి మాడుల్స్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియర్ చేయాలన్నారు.అన్ని మాడ్యుల్స్‌లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని తహసీల్దార్లను ఆదేశించారు.ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు.పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరి ంచేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరి ంచాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలన్నారు.18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కర్ని ఓటరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వీరారెడ్డి, భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



యువత నీటి ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● ఏసీపీ రమేశ్‌కుమార్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యువత నీటి ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,చెరువులు, కుంటల వద్దకు వెళ్ళవద్దని ఏసీపీ రమేశ్‌కుమార్ అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మోటకొండూరు మండలం అమ్మనబోలు, రామన్నపేట మండలంలో వేర్వేరు ప్రమాదాలు జరగగా ,నలుగురు యువకులు కుంటలు, చెరువులలో ప్రమాదాల కారణంగా మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులలో వినాయకులను నిమజ్జనం చేసే చోట, తోపుకుంటలలో చేపలు పట్టడానికి, ఈతకు వెళ్ళవద్దని సూచించారు. మేకలు కాసే వారు చేపలు పట్టేందుకు వెళ్లి చనిపోయారన్నారు.ఈత రాని వారు నీటిలోకి దిగొద్దన్నారు.రాచకొండ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెరువులు, కుంటల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ కొండలరావు , ఎస్ఐ రజనీకర్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆలేటి బాలమ్మ మల్లయ్య దంపతుల జ్ఞాపకార్థం క్రీడాపోటీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎస్‌జీఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 14 ,17 బాల బాలికల కీడోత్సవాలను ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఉమ్మడి నల్గొండ జిల్లాకు మంచి పేరు తెచ్చి పెట్టాలని క్రీడాకారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్‌గౌడ్,జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు డి.మంజుల, మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ పత్తి వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ పోరుబాటను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఈనెల 4న చలో హైదరాబాద్ పోరుబాట కార్యక్రమం విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు మెడబోయిన గణేష్ తెలిపారు.మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఆదేశాల మేరకు పోరుబాట కార్యక్రమం విజయవంతం చేయాలని, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లు చెల్లిస్తామని నమ్మించి రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.రాష్ట్ర సర్పంచుల ఫారం ఆధ్వర్యంలో బంజారాహిల్స్ పెద్దమ్మగుడి వద్ద భారీఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి పూడూరి నవీన్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బీరప్ప, సర్పంచులు నోముల రాంరెడ్డి, ధీరావత్ పాండునాయక్, ధీరావత్ శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శిగా ఏశాల అశోక్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన ఏశాల అశోక్ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శిగా హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ లో జరిగిన రాష్ట్ర సమితి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏషాల అశోక్ మాట్లాడుతూ దేశ జనగణనలో కులగణన కూడా జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ దేశంలో బలహీనవర్గాలు ఎంతమంది ఉన్నారో లెక్క తేల్చిన తర్వాత అంత మందికి సరిపడా బడ్జెట్‌లో నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ఖర్చు పెట్టాలని కోరారు . అన్ని రంగాలలో బీసీలు వెనుకబడి ఉన్నారని దేశ జనాభాలో ఎక్కువ మంది బీసీలు ఉన్నప్పటికీ సరైన న్యాయం గుర్తింపు దక్కడం లేదన్నారు.ఎన్నికలకు ముందు ఓట్లతోటి సరిపెడుతున్నారు తప్ప వారి అభివృద్ధికి పాలకులు కృషి చేయడం లేదన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-భువనగిరి

డైట్-కాస్మోటిక్ చార్జీలు పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి యువజన కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో పాలాభిషేకం నిర్వహించారు.విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు . భువనగిరి పట్టణ కిసాన్ నగర్ రాధాకృష్ణ మూర్తి హాస్పిటల్ వద్ద ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల రెసిడెన్షియల్ హాస్టల్ వద్ద నిర్వహించారు ఈ సందర్భంగా ,మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు ఏడేండ్లుగా డైట్ చార్జీలు పెంచకుండా అనేక ఇబ్బందులకు గురి చేయడంజరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పడిగెల ప్రదీప్,సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎనగండ్ల సుధాకర్, కాంగ్రెస్ నాయకులు హేరేకర్ శ్రీనివాస్, దర్శన్‌షానూర్, యువజన కాంగ్రెస్ నాయకులు భాస్కర్,ఉపేందర్, మహేందర్, ప్రభాకర్, విజయ్ నరసింహ, లక్ష్మణ్ రాజు, విద్యార్థులు స్వప్న, గీత, లావణ్య, ఇందిరా, మౌనిక, మానస, పుష్పలత, శ్రీవల్లి,శ్రీలత పాల్గొన్నారు.

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బీసీలకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జనాభాలో సగానికి 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్సీ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా బీసీలకు అవకాశం రావడం లేదని నల్గొండ జిల్లాలో కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి గ్రామస్థాయి నుండి పార్లమెంట్ దాకా ప్రభుత్వ మరియు పార్టీ పదవులు దక్కుతున్నాయని మెజారిటీగా ఉన్న బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి నేటి వరకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్ గా 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం రాలేదని ఈ దపా జనరల్ మహిళకు రిజర్వ్ అయినందున బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. గతంలో రెండుసార్లు జనరల్ స్థానాల్లో అగ్రకులాల వారికి అవకాశం కల్పించడం జరిగిందని.అంతేకాకుండా ఎస్సీలకు ఒకసారి ఎస్టీలకు ఒకసారి అవకాశం కల్పించారని ఈసారి జనరల్ మహిళలకు కేటాయించినందున జనరల్ మహిళ స్థానంలో బీసీలకు అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని ఆయన కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని ఆరెగూడెం గ్రామ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ సెంటర్ ప్రారంభించి రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క లారీ ధాన్యం కొనుగోలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.వర్షాలకు ధాన్యం తడిసి మెలకెత్తి రైతులందరూ దిక్కు తోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి మోటె తిరుమలయ్య,లడే శ్రీను,పేర్వాల రాములు,రైతు సంఘం నాయకులు మురాల అంజయ్య, దొడ్డి మహేష్, సురేష్,మీనయ్య, శంకరయ్య, శేఖర్, మల్లయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపు పట్ల టీఎస్‌యూటీఎఫ్ ఐక్యగురుకులాల జిల్లా వేధిక హర్షం

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపు పట్ల టీఎస్‌యూటీఎఫ్ ఐక్యగురుకులాల జిల్లా వేధిక హర్షం వ్యక్తం చేస్తుందని జిల్లా కన్వీనర్ భరత్ పయ్యావుల శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 8 సంవత్సరాల్లో గురుకులాల్లో, జనరల్ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు సమతుల్య పౌష్టిక ఆహారం అందకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కాస్మోటిక్, మెస్ చార్జీల పెంపుదల పిల్లలకు ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా గురుకులాల్లో కొనసాగుతున్నటువంటి అశాస్త్రీయమైన టైం టేబుల్ ను విద్యార్థుల దృష్ట్యా మార్పు చేయాలని కోరారు. సంస్థా గత ప్రతికూల పరిస్థితుల్లో రానున్న శీతాకాలంలో విద్యార్థులు ఇబ్బందుల మధ్య విధ్యను కొనసాగించడం కష్టం అని పేర్కొన్నారు.

ఆత్మ బంధు కార్యక్రమం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని శిరసనగండ్ల గ్రామానికి చెందిన కమ్మపాటి నర్సయ్య, త్రిపురారం మండలం బాబూసాయిపేట గ్రామానికి చెందిన సకినాల గోపయ్య మృతిచెందారు. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండు రంగారెడ్డి శనివారం ఒక్కోక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున 200 మందికి పంపించారు. ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన ఆత్మబంధు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని పిలుపునిచ్చారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు .బిసి గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కాస్మెటిక్ మరియు మెస్ ఛార్జీలు పెంపుదల చేసినందుకు సాగర్లోని బీసీ గురుకుల విద్యార్థులు ప్లే కార్డులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి గురుకుల పాఠశాల మరియు ఇంటర్ ,డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కుంభం రాములు చిత్ర పటానికి నివాళ్ళు

నవతెలంగాణ-చింతపల్లి



కుంభం రాములు ప్రథమ వర్ధంతిలో చిత్ర పటానికి నివాళులర్పించిన నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్. చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభం శ్రీశేలం గౌడ్ తండ్రి కుంభం రాములు గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు రాములు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాములు గౌడ్ మరణం పార్టీకి లోటు అని ఆయన అన్నారు.ఆయన వెంట మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, మాజీ ఎంపీటీసీ కుంభం స్వేతాశ్రీశేలం గౌడ్,పులిరాజ్,మహేష్,తదితరులు ఉన్నారు.

31రేషన్ దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజా పంపిణి వ్యవస్థ కింద సుమారు 30 చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియామకానికి ఆయా కేటగిరీ వాళ్లు ఈ నెల 4 నుండి 18 సాయంత్రం 5 లోపుఎల్ సంబంధిత మండల తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ కోరారు. విలేఖరులకు విడుదల చేసిన ప్రకటనలో దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు రూ.250 రూపాయలు డిడి రెవిన్యూ డివిజన్ మిర్యాలగూడ పేరున తీసి డిడి ప్రతిని, నివాస, కుల, విద్యార్హత ధృవీకరణ పత్రాలు జతపర్చి ఏ కేటగిరీ కింద దరఖాస్తు చేస్తున్నారో పేర్కోణాలని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని ఎస్టీ కీ కేటాయించిన కిష్టాపురం, సీత్యాతండా, జంకుతండలు , ఓసిలకు రాయినిపాలెం, మిర్యాలగూడ పట్టణం బాపూజీనగర్ ఓసి, శాంతీనగర్ బిసి, బంగారుగడ్డ ఓసి మహిళ, మాడ్గులపల్లి మండలం చెరువుపల్లి-2 ఓసి మహిళా, గజలపురం బిసి, కన్నేకల్ ఓసి, అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల బిసి, నిడమానూరు మండలం బంకాపూర్ ఓసి, ఎంజి క్యాంపు ఓసి మహిళా, మార్తివరిగూడెం బిసి మహిళా, అనుముల మండలం పాలెం ఓసి, చింతగూడెం 3ఎస్సి, పెద్దవూర మండలం పిన్నవూర ఎస్సి, తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి- 2ఓసి, ఆల్వాల బిసి మహిళ, జమ్మన్నపేట ఎస్టీ, త్రిపుప్రారం మండలం సత్యానారాయణపురం బిసి, గంటారావు క్యాంపు ఓసి, బడాయిగడ్డ ఎస్టీ, వస్రంతండా ఎస్టీ, త్రిపురారం - 2 బిసి, కంపాసాగర్ ఓసి, వేములపల్లి మండలం రావులపెంట ఓసి, తిమ్మారెడ్డిగూడెం ఎస్సి, దామర చర్ల మండలం కొండ్రాపోల్ ఓసి, పర్తు నాయక్ తండా ఎస్టీలకు రిజర్వ్ చేసినట్టు తెలిపారు. వ్రాత పరీక్ష మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తారని 80 మార్కులు, మౌఖిక పరీక్షకు 20 మార్కులుంటాయని తెలిపారు. కనీసం 32 మార్కులు సాధించిన వారిని 1: 5నిష్పత్తిలో నియమిస్తామని తెలిపారు.

కాచిగూడ బీసీ విద్యార్థి రాష్ట్ర సింహ గర్జన సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



నవంబర్ 5న హైదరాబాదులోని కాచిగూడ అభినందన గ్రాండ్ హెూటల్ లో నిర్వహించనున్న హలో బీసీ చలో కాచిగూడ బీసీ విద్యార్థి రాష్ట్ర సింహ గర్జన సభను వందలాదిగా విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన స్థానికంగా మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న గారు గత 40 సంవత్సరాలుగా బీసీల కోసం అలుపెరగని పోరాటం చేస్తూ బీసీలు ఈరోజు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుదల కొరకు కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా ప్రభుత్వాలు మారిన విద్యార్థుల తలరాతలు మారట్లేదు అని ఆర్ కృష్ణన్న గారు పెంచిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంక్షేమ వసతి గృహాల లో చదువుకుంటున్న విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేసిన పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఈరోజు విద్యార్థుల మేస్చార్జీలు పెంచడం సంతోషకరమన్నారు. గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో విద్యార్థుల మేస్చార్జీలు పెంచకుండా, విద్యార్థుల స్కాలర్షిప్ల విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెట్టివేసిందన్నారు. నేటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించి విద్యార్థుల మేస్చార్జీలు పెంచుతూ, విద్యార్థుల ఫీజు రియంబర్మెంట్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ముందడుగు వేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ స్వాగతిస్తున్నామన్నారు. అదేవిధంగా నవంబర్ 5వ తేదీన టైగర్ ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా నిర్వహిస్తున్న హలో బీసీ చలో కాచిగూడ విద్యార్థి రాష్ట్ర సింహగర్జన సభకు వేలాదిగా విద్యార్థులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు యాదవ్, నాగరాజుగౌడ్, మధు, వెంకన్న, రాజేష్, హనుమంతు రావు, శ్రీనివాస్, మల్లయ్య, సురేష్, సతీష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే బీసీ గర్జనను విజయవంతం చేయాలి

- బీసీ ఐక్య కూటమి జిల్లా అధ్యక్షులు లింగంపల్లి చిరంజీవి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలో బీసీల రిజర్వేషన్ సాధనకై నవంబర్ 3వ తారీఖున ఏర్పాటు చేసిన బీసీ గర్జన మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ ఐక్య కూటమి జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చిరంజీవి పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీసీల హక్కులకై రిజర్వేషన్ల సాధనకై రాజ్యాధికారం సాధించాలని అనేక సంవత్సరాల నుంచి ఎందరో బీసీ నాయకులు ఉద్యమం చేస్తున్న ఇప్పటివరకు సాధించలేకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన బీసీ సమావేశంలో అప్పటి గవర్నర్లను కేంద్ర మంత్రులను ఖేరావ్ చేయడం వంటి కార్యక్రమాల ఫలితంగానే కుల గణన చేపడుతున్నారన్నారు ఇప్పటికన్నా బీసీలంతా ఒకే వేదిక పైకొచ్చి సమిష్టిగా కొట్లాడితే మన హక్కులను సాధించుకోవచ్చు అన్నారు మరొకసారి బీసీల ఆత్మగౌరవ ఉద్యమం మొదలైంది అన్నారు ఈ ఉద్యమంలో బీసీల హక్కులు రిజర్వేషన్లు రాజ్యాధికారం సాధించే వరకు విశ్రమించొద్దని పిలుపునిచ్చారు.

యూనివర్సిటీల గౌరవాన్ని పెంచాలి

- సీఎం రేవంత్ రెడ్డితో ఉపాకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ భేటీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



యూనివర్సిటీల గౌరవాన్ని పెంచాలని ఉపాకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. శనివారం నూతనంగా నియామకమైన వైస్ ఛాన్సలర్లుసీఎం రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యారు. తెలంగాణ విశ్వావిద్యాలయాల నూతన వైస్ ఛాన్సలర్లు, ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణా రెడ్డి.సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. వైస్ ఛాన్సలర్లకి దిశానిర్దేశం చేశారు. యూనివర్సిటీల్లో ప్రస్తుత పరిస్థితిపై అధ్యయనం చేసి వ్యవస్థల పునరుద్ధరణకు చర్యలు మొదలు పెట్టాలని సూచించినట్లు తెలిపారు. వైస్ ఛాన్సలర్ల ఎంపిక పారదర్శకంగా, కేవలం మెరిట్,సామాజిక సమీకరణాల ఆధారంగా జరిగిన దృష్ట్యా నిబద్ధతతో పని చేసి నాణ్యమైన విద్యను అందించి, విశ్వవిద్యాలయాల పట్ల మెరుగైన భావన, విశ్వాసం నింపి పూర్వవైభవం సాధనకు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఉప కులపతులకు స్వేచ్ఛ కల్పించనున్నట్లు, అధ్యయనం అనంతరం ప్రక్షాళనకు పునుకోవాలని తెలిపారన్నారు. యూనివర్సిటీల్లో డ్రగ్స్, గంజాయి ఉపద్రవాలు దరిచేరకుండా తగు చర్యలు తీసుకొని, విద్యార్థుల ప్రవర్తనను గవ